/manamnews
www.manamnews.com

# మనం

జనం కోసం అక్షర యజ్ఞం..

హైదరాబాద్
శనివారం
02-09-2023
వెల. రూ.5
• సంపుటి : 7 • సంచిక : 213
పేజీలు : 12

HYDERABAD | KARIMNAGAR | NIZAMABAD | NALGONDA | MAHABUBNAGAR | WARANGAL | KHAMMAM | AMARAVATHI | TIRUPATI | KURNOOL | ELURU | VISHAKAPATNAM | ANANTHAPURAM | KADAPA

శ్రావణ మాసం, శనివారం, తిథి : తదియ సా.08.49 వరకు, నక్షత్రం: ఉత్తరాభాద్ర, మ:12.30 వరకు, వర్జ్యం: సా.11.34-01.03 వరకు, దుర్ముహూర్తం: ఉ.07.44-08.34 వరకు, రాహుకాలం: ఉ.09.10-10.43 వరకు




వివరాలు.. 2లో

## కౌంట్‌డౌన్ మొదలు..

### నేడు నింగిలోకి ఆదిత్య ఎల్-1

సూర్యుడిపై అధ్యయనానికి సోలార్ మిషన్

అన్ని పరీక్షలు పూర్తి చేసుకుని రెడి అయిన ఇస్రో

చంద్రయాన్ స్ఫూర్తితో మరింత ముందుకు: సోమనాథ్




## జమిలి ఎన్నికల దిశగా కేంద్రం అడుగులు

ఒకే దేశం.. ఒకే ఎన్నికపై కమిటీ

మాజీ రాష్ట్రపతి రామ్‌నాథ్ కోవింద్ నేతృత్వంలో కమిటీ

ప్రత్యేక పార్లమెంట్ సమావేశాల్లోనే బిల్లు ఆమోదించే అవకాశం 11

1967 వరకు దేశవ్యాప్తంగా లోక్ సభ, రాష్ట్రాలకు ఒకే ఎన్నిక

# సకల జనులకు సమానంగా..

# ప్రగతి ఫలాలు



గాంధీజీ పోరాటం ఎందరికో స్ఫూర్తి

ప్రపంచానికి కొత్త మార్గం చూపిన అహింసామార్గం

ప్రపంచ మానవాళిని ప్రభావితం చేసిన గొప్ప నేత

గాంధీ మార్గంలోనే తెలంగాణ కోసం పోరాటం

జాతి నిర్మాణంలో తెలంగాణను అనునిత్యం అగ్రభాగంలో నిలుపుదాం

భారత వజ్రోత్సవాల ముగింపు వేడుకల్లో ముఖ్యమంత్రి కేసీఆర్

భారత దేశం ఉన్నతమైన నాగరికతకు చిహ్నమని.. బ్రిటీష్ పాలనకు వ్యతిరేకంగా సాగిన పోరాటం ప్రపంచాన్ని కదిలించింది.. ఎందరో స్వాతంత్ర్య పోరాట యోధుల త్యాగాలు ఎప్పటికీ స్ఫూర్తిదాయం అన్నారు.. మతసామరస్యం కోసం మహాత్ముడు జీవితాంతం పోరాటం చేశారు.. మార్టిన్ లూథర్ కింగ్, నెల్సన్ మండేలాకు మహాత్మాగాంధీ స్ఫూర్తి..

తెలంగాణ ఏర్పాటు అడ్డుకునేందుకు ఎందరో ప్రయత్నాలు చేశారు.. మహాత్ముని అడుగు జాడల్లో తెలంగాణను శాంతియుతంగా సాధించుకున్నాం.. సకల జనులకు సమానంగా ప్రగతి ఫలాలను అందించడమే లక్ష్యంగా పనిచేస్తున్నాం.. అప్పుడే సకల జనుల అభివృద్ధి సాధ్యమవుంది

- సీఎం కేసీఆర్



వివరాలు 2



## షర్మిల పార్టీపై నేడు నిర్ణయమా?

సోనియాగాంధీ, రాహుల్ గాంధీని కలిసిన వైఎస్ షర్మిల

**హైదరాబాద్, సెప్టెంబర్ 1 (మనం న్యూస్):** గురువారం ఢిల్లీ వెళ్లి కాంగ్రెస్ నేతలు సోనియాగాంధీ, రాహుల్ గాం.దీని కలిసిన వైఎస్ షర్మిల నేడు కీలక నిర్ణయం ప్రకటించను న్నట్టు సమాచారం. రెండేళ్లుగా తాను చేసిన పోరాటాలను ఈ సందర్భంగా షర్మిల సోనియాకు ..మిగతా 2లో

## తెలంగాణకు మరో భారీ పెట్టుబడి..

కార్నింగ్ కంపెనీ ప్రతినిధులతో ఒప్పందం కుదిరింది

ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి కేటీఆర్ వెల్లడి

వివరాలు.. 2లో






## దేశం నియంతృత్వం వైపు వెళుతోంది

ప్రత్యేక పార్లమెంట్ సమావేశాల ఉద్దేశ్యమేంటి 11

మణిపూర్ తగులబడితే ఎందుకు ఏర్పాటు చేయలే

మోడీ ప్రభుత్వాన్ని నిలదీసిన మల్లికార్జున ఖర్గే

## అసెంబ్లీ వద్ద ఉద్రిక్తత..

డీజీపీ ఆఫీస్ ముట్టడికి కానిస్టేబుల్ అభ్యర్థుల యత్నం

హైదరాబాద్, సెప్టెంబర్ 1 (మనం న్యూస్): అసెంబ్లీ వద్ద ఉద్రిక్త వాతావరణం నెలకొంది. జీవో నం. 46ను రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ డీజీపీ కార్యాలయం ముట్టడికి గ్రామీణ జిల్లాల నిరుద్యోగ ఐకాసకు చెందిన నిరుద్యోగులు యత్నించారు. రాష్ట్ర ప్రభుత్వం జోక్యం చేసుకుని తమకు న్యాయం చేయాలని కోరారు. డీజీపీ కార్యాలయ ముట్టడికి




కానిస్టేబుల్ అభ్యర్థులు ర్యాలీగా రావడంతో అసెంబ్లీ ముందు పోలీసులు వారిని అడ్డుకున్నారు. డీజీపీ కార్యాలయంలోకి అభ్యర్థులు ..మిగతా 2లో

## తుమ్మల చేరికకు ముహూర్తం ఖరారు

5న సోనియా సమక్షంలో కాంగ్రెస్‌లో చేరిక

ఇప్పటికే నిర్ణయం తీసుకున్నట్లు ప్రచారం

**హైదరాబాద్, సెప్టెంబర్ 1 (మనం న్యూస్):** మాజీ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు కాంగ్రెస్‌లో చేరడం ఖాయమని, ముమూర్తం కూడా ఫిక్స్ అయ్యిందని అంటున్నారు. ఈ నెల 5న ఆయన అధికారికంగా కాంగ్రెస్ పార్టీలో ..మిగతా 2లో





## ఇండియా కూటమి దెబ్బకు ఎన్‌డిఏ ఔట్

- ముంబయిలో ఇండియా కూటమి కీలక నిర్ణయాలు..!
- ఉమ్మడి పోరాటానికి కూటమి నేతల సై
- ఉమ్మడిగా అభ్యర్థుల ఎంపికకు అన్ని పక్షాల అంగీకారం
- 13మంది సీనియర్ నేతలతో సమన్వయ కమిటీ ఏర్పాటు
- బలమైన మా కూటమిని ఢీకొనడం మోడీ తరం కాదు
- రాహుల్ గాంధీ

వివరాలు.. 11లో

## బీసీ చేయూతతో వర్కర్ ఓనర్ కావాలి

బీసీ చేయూత నిరంతర ప్రక్రియ

కులవృత్తులు, చేతి వృత్తులు అభివృద్ధి చెందాలి

మంత్రి గంగుల కమలాకర్

నియోజక వర్గానికి చెందిన 705 మందికి చెక్కుల పంపిణీ



**కరీంనగర్ బ్యూరో, సెప్టెంబర్ 1 (మనంన్యూస్) :** కనుమరుగైన కులవృత్తులు, చేతివృత్తులను కాపాడనే లక్ష్యంతో సీఎం కేసీఆర్ అందిస్తున్న లక్ష రూపాయలతో వర్కర్లు ఓనర్లుగా మారాలని రాష్ట్ర బీసీ సంక్షేమం పౌర సరఫరాల శాఖ మంత్రి గంగుల కమలాకర్ అన్నారు. శుక్రవారం కరీంనగర్ జిల్లా కేంద్రంలోని పద్మనాయక కళ్యాణ మండపంలో బీసీ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో వెనుకబడిన వర్గాలకు కులవృత్తులు, చేతివృత్తుల వారికి 1లక్ష రూపాయల ప్రభుత్వ సాయం బీసీ చేయూత పంపిణి కార్యక్రమంలో రాష్ట్ర బీసి సంక్షేమ, పౌరసరఫరాల శాఖ మంత్రి గంగుల కమలాకర్ ముఖ్యఅతిగా పాల్గోన్నారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావానికి పూర్వం కులవృత్తులకు సరైన ఆదరణ కల్పించకపోవడంతో ఉపాది కరువై ఉన్న ఊరిని, నమ్ముకున్న వృత్తిని వదిలి బోంబాయి, ఇతర ప్రాంతాలకు వలస పోయి కూలీ పనులు చేసుకునే స్థితులు ..మిగతా 2లో



## కాంగ్రెస్ గెలుపును ఎవరు అడ్డుకోలేరు

నాగార్జునసాగర్ ఎడమ కాల్వకు సాగునీటిని విడుదల చేయాలి

నల్గొండ ఎంపీ ఉత్తమ్‌కుమార్‌రెడ్డి

**హుజూర్‌నగర్, సెప్టెంబర్ 1 (మనంన్యూస్):** రాష్ట్రంలో కాంగ్రెస్ గెలుపును ఎవరు అపలేరని ఎన్నికల సర్వేలు అన్ని కాంగ్రెస్ వైపే ఉన్నాయని 70 స్థానాలకుపైగా గెలిచి రాష్ట్రంలో కాంగ్రెస్ అధికారంలోకి వస్తుందని నల్గొండ ఎంపీ ఉత్తమ్‌కుమార్‌రెడ్డి అన్నారు. పట్టణంలోని కాంగ్రెస్ భవన్‌లో శుక్రవారం నియోజకవర్గ పరిధిలోని హుజూర్‌నగర్, మఠంపల్లి మండలాల ముఖ్యనాయకులు, బూత్‌లెవల్ ఏజెంట్లతో నిర్వహించిన సమావేశంలో ఎంపీ ఉత్తమ్‌కుమార్‌రెడ్డి పాల్గొని మాట్లాడుతూ.. అన్ని మండలాలు, గ్రామాలలో ఓటర్ల జాబితా మార్పులు చేర్పులు 2 తేదీ వరకు పూర్తిచేయాలని, ప్రతి 100మంది ఓటర్ల నుండి ఒక ఓటర్‌ను సమన్వయకర్తగా ఎంపిక చేసి శిక్షణ ఇవ్వాలన్నారు. ఓటర్ మ్యాపింగ్ వారంలో పూర్తిచేసి అన్ని బూత్‌లలో బూతుల వారిగా వాట్సప్ గ్రూప్‌లను ఏర్పాటు చేసుకోవాలన్నారు. తెలంగాణలో అధికారంలో ఉన్న బీఆర్ఎస్ ప్రభుత్వం అవినీతి మయంగా మారిందని, ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన హామీలు, దళిత ముఖ్యమంత్రి, దళితులకు, గిరిజనులకు 3ఎకరాల భూపంపిణీ, ముస్లీం మైనార్టీలకు 12శాతం రిజర్వేషన్లు, నిరుద్యోగ భృతి, ..మిగతా 2లో




### మంచిమాట

నరం లేని నాలుకే కదాని నలుగురిలో
ఏది పడితే అది మాట్లాడేయకూడదు,
నాలుగు గోడల మధ్య ఒంటరిగా
ఉన్నాను కదా అని ఏ ఆలోచన పడితే
ఆ ఆలోచన చేయకూడదు.
మాట పదిలంగా, ఆలోచనలు
సవ్యంగా ఉంటేనే జీవితం అదుపు
తప్పకుండా ఉంటుంది.

శుభోదయం

# కేసీఆర్ చిత్రపటానికి రక్తతిలకం

- మూడవసారి ముఖ్యమంత్రి కావాలంటూ ముడుపు
- బిసిలకు టికెట్టు ఇవ్వండి
- మాజీ ఆప్కో ఛైర్మన్ మండల శ్రీరాములు

కొమురవెల్లి, సెప్టెంబర్ 01, మనం న్యూస్: తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత రాష్ట్రంలో జరిగిన అభివృద్ధి, ప్రజల కోసం అమలు చేస్తున్న సంక్షేమ పథకాల పట్ల హర్షం వ్యక్తం చేస్తూ బిఆర్ఎస్ నాయకులు వివిధ రూపాల్లో సీఎం కేసీఆర్ పట్ల తమకున్న అభిమానాన్ని చాటుకోవడం చూస్తూనే ఉన్నాం. ఇదిలా ఉంటే తాజాగా కొమురవెల్లి మండల కేంద్రంలో మాజీ ఆప్కో ఛైర్మన్ మండల శ్రీరాములు సీఎం కేసీఆర్ చిత్రపటానికి ఏకంగా తన రక్తంతో రక్తతిలకం దిద్ది సీఎం కేసీఆర్ పట్ల తనకున్న





అభిమానాన్ని చాటుకున్నారు. శుక్రవాలరం రోజున కొమురవెల్లి మల్లికార్జున స్వామిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించి ముచ్చటగా మూడవసారి కేసీఆర్ ముఖ్యమంత్రి కావాలని గంగరేణి చెట్టుకు ముడుపు కట్టి మల్లన్నకు వేడుకున్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ జనగామ నియోజకవర్గ ఎమ్మెల్యే టికెట్ బిసి వర్గానికి చెందిన తనకే కేటాయించాలని, బడుగు బలహీన వర్గాల బిడ్డను బిసిగా గత 30 సంవత్సరాల నుండి రాజకీయ అనుభవం కలిగిన వాడినని, సీఎం కేసీఆర్‌కు వీరాభిమానిగా, ఆయన ఆశయాల మేరకు అధిష్టానం నిర్దేశించిన ప్రతి కార్యక్రమాన్ని సక్రమంగా నిర్వర్తిస్తూ వస్తున్నానన్నారు. స్థానిక నాయకులు తాముండగా జనగామ వైపు వలసవాద నాయకులు కన్నెత్తి కూడా చూడవద్దన్నారు. సీఎం కేసీఆర్, మంత్రులు కేటీఆర్, హరీష్‌రావులు ఇప్పటికైనా స్థానికులను గుర్తించి జనగామ టికెట్ బిసి వర్గానికి చెందిన తనకు ఇవ్వాలని కోరారు. జనగామ గడ్డపై పుట్టిన మేము ఈ గడ్డ రుణం తీ



ర్చుకుంటామన్నారు. స్థానికేతరులు, ఎక్కడి నుంచో వచ్చి జనగామ గడ్డపై వారు చలామణి చేసుకుంటూ పోతే తాము ఊరుకునే పరిస్థితి లేదన్నారు. ఇప్పటికైనా పల్లా రాజేశ్వర్‌రెడ్డి, పోచంపల్లి శ్రీనివాస్‌రెడ్డి, ముత్తిరెడ్డి యాదగిరిరెడ్డి ఈ ముగ్గురు రెడ్డి వర్గానికి చెందినవారు. ఇప్పటికైనా ఈ కుట్ర రాజకీయాలు మానుకొని జనగామ వైపు కన్నెత్తి చూడవద్దన్నారు. ఇద్దరు ఎమ్మెల్సీలుగా ఉన్నందున వారికి మరో నాలుగేళ్ల గడువు కాలం ఉందని, కనుక వారు టికెట్‌ను ఆశించవద్దని, స్థానిక బిసి వర్గానికి చెందిన బడుగు బలహీన వర్గాల బిసిగా తనకు 30 సంవత్సరాల అనుభవం కలిగిన రాజకీయ వ్యక్తిగా నాకు టికెట్ కేటాయించాలని ఆయన కోరారు. బిసి వర్గానికి కేటాయిస్తే బిఆర్ఎస్‌ను భారీ మెజార్టీతో జనగామలో గెలిపించుకొని, మూడవ సారి సీఎం కేసీఆర్‌ను ముఖ్యమంత్రిగా చేసుకుంటామన్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## మెగా డిఎస్సీని ప్రకటించి నిరుద్యోగులను ఆదుకోవాలి

- నిరుద్యోగ యువకుడు కిషన్



మిరుదొడ్డి, సెప్టెంబర్ 01, మనం న్యూస్: నిరుద్యోగులకు ప్రభుత్వం వెంటనే మెగా డిఎస్సీని ప్రకటించాలని నిరుద్యోగ యువకులు కిషన్ కోరారు. శుక్రవారం మిరుదొడ్డి విలేకర్లతో ఆయన మాట్లాడుతూ నిరుద్యోగులు ఉద్యోగం వస్తదేమో అని ఆశ పడుతూ ఎదురు చూడడంతో ప్రభుత్వం మెగా డిఎస్సీని ప్రకటించకపోవడంతో నిరుద్యోగులు కూలీ పనులకు వెళ్లడం జరుగుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. 13080 పోస్టులు ఖాళీగా ఉన్నాయని 2022లో సాక్షాత్తు అసెంబ్లీలో చెప్పిన సీఎం కేసీఆర్ ఇప్పుడు కేవలం 5 వేల పోస్టులు మాత్రమే ప్రకటించి నిరుద్యోగులకు తీవ్ర అన్యాయం చేస్తున్నారని మండిపడ్డారు. అన్ని ఉద్యోగాలు వదిలి సమాజ మార్పుకు కంకణం కట్టుకున్న టీచర్లకు అన్యాయం చేస్తుందన్నారు. ఇప్పటికైనా మెగా డిఎస్సీని ప్రకటించాలని డిమాండ్ చేశారు.

## శ్రీ భక్తాంజనేయ స్వామి దేవాలయంలో శ్రావణమాస ప్రత్యేక పూజలు



మిరుదొడ్డి, సెప్టెంబర్ 01, మనం న్యూస్: ప్రజలు ఆధ్యాత్మిక చింతనతోపాటు భక్తిభావాన్ని కలిగి ఉండాలని పురోహితులు విఠల రాజపున్నయ్య శర్మ అన్నారు. శుక్రవారం శ్రావణ మాసాన్ని పురస్కరించుకొని మండల కేంద్రంలోని శ్రీ భక్తాంజనేయ స్వామి దేవాలయంలో ఆంజనేయ స్వామికి అభిషేకం, చందనోత్సవం, తమలపాకుల అర్చన, పూజా కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం ఆలయ కమిటీ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పురోహితులు రమేష్‌శర్మ, కమిటీ సభ్యులు ప్రభాకర్, లింగం, బాల్‌రెడ్డి, సత్యనారాయణ, వెంకటయ్య, స్వామి, శ్రీనుతోపాటు భక్తులు పాల్గొన్నారు.


## విఓఏల జీతాల పెంపు పట్ల ఎంపికి విఓఏల కృతజ్ఞతలు



మిరుదొడ్డి, సెప్టెంబర్ 01, మనం న్యూస్: ఐకేపి విభాగంలో పని చేస్తున్న విలేజ్ ఆర్గనైజేషన్ అసిస్టెంట్‌లకు జీతాలు పెంచినందున శుక్రవారం మిరుదొడ్డి మండల విఓఏలు మెదక్ ఎంపి కొత్త ప్రభాకర్ రెడ్డిని శాలువా కప్పి సన్మానించి కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా విఓఏలు మాట్లాడుతూ గత కొన్ని సంవత్సరాలుగా తమ జీతాలు పెంచాలని ప్రభుత్వానికి విన్నపించడంతో సీఎం కేసీఆర్ సానుకూలంగా స్పందించి వేతనాలు పెంచినందుకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో విఓఏలు మహేష్, యమున, పద్మ, మంగమ్మతోపాటు తదితరులు ఉన్నారు.

## అదుపు తప్పి విద్యుత్ స్తంభాన్ని ఢీకొట్టిన టెంపో ట్రావెలర్

- ఘటనలో తొమ్మిది మందికి గాయాలు




కొండపాక, సెప్టెంబర్ 01, మనం న్యూస్: టెంపో ట్రావెలర్ డ్రైవర్‌కు మూర్చ రావడంతో అదుపుతప్పి విద్యుత్ స్తంభాన్ని ఢీ కొట్టడంతో తొమ్మిది మందికి గాయాలైన సంఘటన గురువారం రాత్రి కొండపాక శివారులో గాయత్రి దేవాలయం సమీపంలో రాజీవ్ రహదారిపై చోటు చేసుకుంది. వివరాల్లోకి వెళ్తే హైదరాబాద్ మియాపూర్‌కు చెందిన కుటుంబీకులు గురువారం వేములవాడ దైవదర్శనానికి వెళ్లారు. తిరిగి హైదరాబాద్ వెళ్తున్న క్రమంలో రాత్రి డ్రైవర్‌కు మూర్చ వచ్చింది. అదుపుతప్పిన ట్రావెలర్ రోడ్డు కిందకు దూసుకెళ్లి విద్యుత్ స్తంభాన్ని ఢీ కొట్టింది. ఈ ప్రమాదంలో సందీప్ (32), శ్రావణి (28), శ్యామల (38)లకు తీవ్ర గాయాలు కాగా, కావేరి (10), సమీక్ష (12), మంజునాథ్ (15), అఖిల్ (5), శ్రీపాల్ (30)లకు స్వల్ప గాయాలయ్యాయి. సమాచారం అందుకున్న 108 అంబులెన్స్ సిబ్బంది మహేందర్, శ్రీనివాస్‌లు వెంటనే వారికి ప్రథమ చికిత్స చేసి సిద్దిపేట ప్రభుత్వాసుపత్రికి తరలించారు. విద్యుత్ వైర్లు ఒకదానికొకటి తాకి మంటలు చెలరేగాయి. సంఘటన స్థలానికి చేరుకున్న పోలీసులు విద్యుత్ శాఖ అధికారులకు సమాచారం అందించి సహాయక చర్యలు చేపట్టారు.

## విద్యార్థులు క్రమశిక్షణతో చదివి ఉన్నతంగా రాణించాలి

- మన ఊరు మన బడి ప్రాథమిక పాఠశాల ప్రారంభించిన నాయకులు
- పాఠశాలను దత్తత తీసుకున్న ఎర్త్ ఫౌండేషన్



మిరుదొడ్డి, సెప్టెంబర్ 01, మనం న్యూస్: విద్యార్థులు క్రమశిక్షణతో చదువుకొని తల్లిదండ్రులకు, గురువులకు మంచి పేరు ప్రఖ్యాతలు తీసుకురావాలని ఎంపిపి గజ్జల సాయిలు, జెడ్పిటిసి లక్ష్మి లింగం, ఆత్మకమిటీ ఛైర్మన్ భాస్కరాచారి, పిఎసిఎస్ ఛైర్మన్ బక్కి వెంకటయ్య, సర్పంచ్‌ల ఫోరం మండల అధ్యక్షులు తుమ్మల బాల్‌రాజులు అన్నారు. శుక్రవారం మిరుదొడ్డి మండల పరిధిలోని కాసులాబాద్ గ్రామంలో ఎస్సీ మాదిగ, ఎస్సీ మాల కమ్యూనిటీ హాళ్లను గ్రామస్తులతో కలిసి ప్రారంభించారు. అనంతరం మన ఊరు మన బడి కింద మంజూరైన ప్రాథమిక పాఠశాల ప్రారంభించారు. ఎర్త్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో కాసులాబాద్ గ్రామంలోని ప్రాథమిక పాఠశాలను దత్తత తీసుకొని వారికి విద్యలో చక్కటి మెలకు




వలు నేర్పించారు. విద్యార్థులు నృత్యాలతో చూపరులను అలరింపజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థులు బాగా చదువుకోవాలనే ఉద్దేశంతో ప్రభుత్వం మన ఊరు మన బడి పేరుతో నిధులు మంజూరు చేయడం జరిగిందన్నారు. మన ఊరు మన బడి కింద మంజూరైన పాఠశాలలు అన్ని మౌలిక వసతులతో ఉన్నాయన్నారు. పాఠశాల ఉపాధ్యాయులు విద్యార్థులకు చక్కటి విద్యను అందించడంతోపాటు నాణ్యమైన భోజనాన్ని అందించాలని సూచించారు. ప్రత్యేక తెలంగాణ రాష్ట్రంలో కేసీఆర్ సారథ్యంలో అన్ని కుల సంఘాలకు ప్రత్యేక భవనాలతోపాటు అన్ని కమ్యూనిటీ హాళ్లు నిర్మించడం జరిగిందన్నారు. దేశంలో ఎక్కడా లేని సంక్షేమ పథకాలు రాష్ట్రంలో అమలు చేసిన ఘనత సీఎం కేసీఆర్‌దే అని కొనియడారు. ప్రభుత్వ పథకాలు ప్రజలు సద్వినియోగం చేసుకొని ఆర్థికంగా ఎదగాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ ప్రభుదాస్, ప్రధానోపాధ్యాయులు వెంకట్‌రెడ్డి, ఉపాధ్యాయ సిబ్బంది, పాలకవర్గ సభ్యులు, తెరాస నాయకులు బాలా గౌడ్, మాణిక్యం, సుతారి నర్సింలు, ధర్మారం బాగులు, మల్లయ్య, మాణిక్యం, రాజుతోపాటు కాసులాబాద్ గ్రామస్తులు, తెరాస, బీజేపి నాయకులు, ఎర్త్ ఫౌండేషన్ సభ్యులు పాల్గొన్నారు.

## సిపిఎస్‌ను రద్దు చేసి ఓపిఎస్‌ను పునరుద్ధరించాలి

- పిఆర్‌టియు మండల శాఖ అధ్యక్షులు రామచంద్రారెడ్డి




తొగుట, సెప్టెంబర్ 01, మనం న్యూస్: ప్రభుత్వం సిపిఎస్ విధానాన్ని రద్దు చేసి ఓపిఎస్ విధానాన్ని పునరుద్ధరిం చాలని పిఆర్‌టియు తొగుట మండల శాఖ అధ్యక్షులు పి. రామచంద్రారెడ్డి డిమాండ్ చేశారు. శుక్రవారం తమ డిమాండ్‌ల పరిష్కారం కోసం వడ్డేర కాలనీ ప్రాథమిక పాఠశాలలో నల్ల బ్యాడ్జీలు ధరించి పాఠశాల ప్రధానోపాధ్యాయులు రామచంద్రారెడ్డి విధులకు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం అనుసరిస్తున్న కంట్రిబ్యూషన్ పెన్షన్ విధానం వల్ల ఉద్యోగ ఉపాధ్యాయులకు తీవ్ర నష్టాలు కలుగుతున్నాయని, ఈ విధానాన్ని రద్దు చేసి పాత పెన్షన్ విధానం పునరుద్ధరించాలని డిమాండ్ చేశారు. ఈక ఆర్యక్రమంలో ఆయా పాఠశాలల ఉపాధ్యాయులు, పిఆర్‌టియు మండల శాఖ ప్రధాన కార్యదర్శి కనకారెడ్డి, రాష్ట్ర బాధ్యులు హనుమారెడ్డి, మల్లారెడ్డి, రమేష్, సిద్దేశ్వర్, గౌరీ శంకర్‌రెడ్డి, సుఖేందర్‌రెడ్డి, రేణుక, లిఖిత, సురేందర్‌రెడ్డి, హనుమంతు పాల్గొన్నారు.

## చదువుతోపాటు క్రీడలు అవసరం

- విద్య, వైద్యానికి ప్రభుత్వం పెద్దపీట
- జెడ్పి ఛైర్‌పర్సన్ రోజా శర్మ
- అట్టహాసంగా ప్రారంభమైన ఎస్‌జిఎఫ్ క్రీడలు

కొండపాక, సెప్టెంబర్ 01, మనం న్యూస్: విద్యార్థి దశ నుంచే చదువుతోపాటు క్రీడలు ఎంతో అవసరమని జెడ్పి ఛైర్‌పర్సన్ రోజా రాధాకృష్ణ శర్మ అన్నారు. కుకునూరుపల్లి మండల కేంద్రంలో ఎస్‌జిఎఫ్ క్రీడలను ఉన్నత పాఠశాల ఆవరణలో శుక్రవారం అట్టహాసంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా జరిగిన సమావేశంలో వారు మాట్లాడుతూ జాతీయ స్థాయి క్రీడల్లో పాల్గొనేందుకు ఈ క్రీడలు తొలిమెట్టులాంటివన్నారు. ఆటల్లో నైపుణ్యత పెంపొందించుకొని జాతీయ స్థాయి క్రీడాకారులుగా ఎదిగి గ్రామానికి, రాష్ట్రానికి పేరు తీసుకురావాలన్నారు. ఉన్నత చదువులకు సైతం స్పోర్ట్స్ కోటా ఉంటుందని, దానికి ఎంతో ఉపయోగపడుతుందన్నారు. యువతను క్రీడల్లో ప్రోత్సహించడానికి అన్ని గ్రామాల్లో గ్రామీణ క్రీడా ప్రాంగణాలను రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిందన్నారు. సీఎం కేసీఆర్, మంత్రి హరీష్‌రావుల ప్రత్యేక కృషితో సిద్దిపేటలో క్రీడా మైదానాలు, స్టేడియం ఏర్పాటు అయ్యాయని, వాటిలో ఎంతో మంది క్రీడాకారులకు నైపుణ్యత పెంపొందించే అవకాశాలున్నాయన్నారు. విద్య, వైద్యానికి ప్రభుత్వం పెద్దపీట వేస్తుందన్నారు. పరిపాలన సౌలభ్యం కోసం కొత్త మండలాలు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ యాదవరెడ్డి, ఎఫ్‌డిసి ఛైర్మన్ ప్రతాప్‌రెడ్డి, డిఈఓ శ్రీనివాస్‌రెడ్డి, ఎంఈఓ శ్రీనివాస్‌రెడ్డి, పాఠశాల హెచ్‌ఎం బాలకిషన్, రైతుబంధు సమితి



జిల్లా అధ్యక్షులు వంగ నాగిరెడ్డి, బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు రాధాకిషన్ శర్మ, కందూరి ఐలయ్య, గ్రామ సర్పంచ్ పోల్కంపల్లి జయంతి నరేందర్, ఎస్‌జిఎఫ్ కార్యదర్శి రామేశ్వర్‌రెడ్డి, పిఎసిఎస్ వైస్ ఛైర్మన్ అమరేందర్, ఎస్ఎంసి ఛైర్మన్ ఐలయ్య, పిఎన్ఆర్ సంస్థ ఛైర్మన్ నరేందర్, సంపత్ తదితరులు పాల్గొన్నారు.

### అట్టహాసంగా క్రీడలు ప్రారంభం

జెడ్పి ఉన్నత పాఠశాల ఆవరణలో స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో శుక్రవారం క్రీడలను అట్టహాసంగా ప్రారంభించారు. మండల స్థాయి క్రీడలైనప్పటికీ జిల్లా, రాష్ట్ర స్థాయిలో ఏర్పాట్లు చేశారు. విద్యార్థులకు ఎక్కడా ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా మ్యాట్‌లు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి హాజరైన అతిథులు కబడ్డీ ఆడి విద్యార్థులను ప్రోత్సహించారు.

## బాధిత కుటుంబానికి ఆర్థిక సాయం



కొండపాక, సెప్టెంబర్ 01, మనం న్యూస్: కొండపాక మండల కేంద్రానికి చెందిన ఎర్రోల్ల మల్లయ్య అనే వ్యక్తి ఇటీవల మృతి చెందాడు. విషయం తెలుసుకున్న తెలంగాణ జాగృతి రాష్ట్ర కార్యదర్శి అనంతుల ప్రశాంత్ బాధిత కుటుంబాన్ని శుక్రవారం రోజున పరామర్శించి ఓదార్చారు. ఈ సందర్భంగా వారి కుటుంబానికి ఆర్థి చేయూతగా రూ. 10 వేల ఆర్థిక సాయం అందించారు. అధైర్య పడవద్దని, అన్ని విధాలుగా అండగా ఉంటామని భరోసానిచ్చారు.

## బీజేపి దుబ్బాక మండల అధ్యక్షులుగా అంబటి శివప్రసాద్ గౌడ్

- నియామకపత్రాన్ని అందించిన ఎమ్మెల్యే రఘునందన్‌రావు



దుబ్బాక టౌన్, సెప్టెంబర్ 01, మనం న్యూస్: దుబ్బాక నియోజకవర్గంలో బీజేపి గెలుపుకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని దుబ్బాక ఎమ్మెల్యే రఘునందన్‌రావు అన్నారు. దుబ్బాక ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో దుబ్బాక మండలం గోసాన్‌పల్లి గ్రామానికి చెందిన అంబటి శివప్రసాద్ గౌడ్‌కు బీజేపి దుబ్బాక మండల పార్టీ అధ్యక్షులుగా నియామక పత్రాన్ని అందించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ బీజేపి పార్టీ బలోపేతానికి కృషి చేయాలన్నారు. మండలంలోని కార్యకర్తలను కలుపుకొని బీజేపి గెలుపుకు కృషి చేయాలన్నారు. అనంతరం అంబటి శివప్రసాద్ గౌడ్ మాట్లాడుతూ తనపై నమ్మకంతో అతి చిన్న వయసులో అతిపెద్ద బాధ్యత అప్పగించిన దుబ్బాక ఎమ్మెల్యే రఘునందన్‌రావుకు జిల్లా అధ్యక్షులు దూది శ్రీకాంత్‌రెడ్డికి, బీజేపి నాయకులకు కృతజ్ఞతలు తెలుపుతున్నామన్నారు. పార్టీ పటిష్టత కోసం ఎల్లప్పుడూ కార్యకర్తలకు అందుబాటులో ఉంటూ శక్తివంచన లేకుండా కృషి చేస్తామన్నారు. ఎమ్మెల్యే సారథ్యంలో దుబ్బాక నియోజకవర్గంలో అన్ని రంగాల్లో అభివృద్ధి పథంలో ముందుకు దూసుకువెళ్తుందన్నారు. రాబోయే సార్వత్రిక ఎన్నికల్లో రాష్ట్రంలో దుబ్బాక నియోజకవర్గంలో బీజేపి జెండా ఎగురవేసేందుకు కృషి చేస్తామన్నారు. మరోసారి దుబ్బాక ఎమ్మెల్యేగా రఘునందన్‌రావు గెలవడం తథ్యమన్నారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ మట్ట మల్లారెడ్డి, నాయకులు సుంకు ప్రవీణ్, మచ్చ శ్రీనివాస్, రమేష్, బిక్షపతి, భానుప్రసాద్, పుట్ట వంశీ, బద్రి తదితరులు పాల్గొన్నారు.

## దేవేందర్‌రెడ్డిని పరామర్శించిన ఎర్రోళ్ల శ్రీనివాస్



కొండపాక, సెప్టెంబర్ 01, మనం న్యూస్: ఉమ్మడి మెదక్ జిల్లా డిసిసిబి ఛైర్మన్ చిట్టి దేవేందర్‌రెడ్డి తల్లి లక్ష్మి మృతి చెందడంతో వారి కుటుంబాన్ని టిఎస్‌ఎంఐడిసి ఛైర్మన్ ఎర్రోళ్ల శ్రీనివాస్ శుక్రవారం పరామర్శించారు. ఆయన వెంట ఎంపిటిసిల ఫోరం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ దేవి రవిందర్, తెరాస నాయకులు నూనె కుమార్, మాజీ ఎంపిపి బొద్దుల కనకయ్య, రుషి తదితరులు ఉన్నారు.

# జన్నారెడ్డి భూములను కొనుగోలు చేసిన రైతులకు పాసు పుస్తకాలు అందజేయాలి

సూర్యాపేట టౌన్, సెప్టెంబర్ 01, మనం న్యూస్: జన్నారెడ్డి, శ్యామ్ సుందర్‌రెడ్డి భూస్వాముల భూములను కొనుగోలు చేసిన రైతులకు పట్టా, పాసు పుస్తకాలు ఇవ్వాలని డిమాండ్‌చేస్తు ఈనెల 6న నూతనకల్ తహసిల్దార్ కార్యాలయం ముందు జరిగే ధర్నాను జయప్రదం చేయాలని తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం జిల్లా గౌరవ అధ్యక్షుడు మురుగుండ్ల లక్ష్మయ్య సిపిఎం పార్టీ నాయకులు మల్లు నాగార్జున్‌రెడ్డి అన్నారు. శుక్రవారం పట్టణంలోని మల్లు వెంకటనర్సింహరెడ్డి భవన్‌లో ధర్నాకు సంబంధించిన కరపత్రాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ. సీలింగ్ యాక్ట్‌కు పూర్వం జన్నారెడ్డి భూస్వాముల పట్టా భూములు తాతలు, తండ్రుల నాడు కొనుగోలు చేసి నేటి వరకు కబ్జాలో ఉండి సేద్యం చేసుకుంటున్న రైతులకు ఇప్పటి వరకు పట్టా పాసు పుస్తకాలు ఇవ్వలేదని, కొనుగోలు చేసుకున్న రైతులు అత్యధిక మంది ఎస్సీ, ఎస్టీ, బడుగు బలహీన వర్గాలకు చెందిన పేదవారే ఉన్నారని అన్నారు. అన్నదాతలంతా కలిసి కోర్టుకు వెళ్లడంమూలంగా అర్హులను గుర్తించి పట్ట పాసు పుస్తకాలు ఇవ్వాలని న్యాయ స్థానం చెప్పినప్పటికి రెవెన్యూ అదికారులు పట్టా పాసుపుస్తకాలు రైతులకు ఇవ్వకుండా నిర్లక్ష్యం చేస్తు న్నారని ఆవేధన వ్యక్తం చేశారు. ఇంతకాలం పట్టా పాసుపుస్తకాలు ఇవ్వ కపోవడంతో ప్రభుత్వ సంక్షేమ పథకాలను కోల్పోతున్నారని అనారు. తక్షణమే న్యాయంగా కొనుగోలు చేసిన రైతుందరికి వెంటనే పాసు పుస్త



కాలు ఇవ్వాలని డిమాండ్‌చేశారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి మట్టపల్లి సైదులు, నాయకులు తొట్ల ప్రభాకర్, కోటగోపి, సత్యం, రాంబాబు, వెంకన్న, నర్సయ్య, ప్రవీణ్, తదితరులు పాల్గొన్నారు.

## యూత్ అధ్యక్షుడి ఎన్నిక



తిరుమలగిరి, సెప్టెంబర్ 01, మనం న్యూస్: మండల పరిధిలోని తాటిపాములలో కాంగ్రెస్‌పార్టీ శాఖ అధ్యక్షుడు నాయిని కృష్ణ ఆధ్వర్యంలో యువజన కాంగ్రెస్ గ్రామ శాఖ అధ్యక్షుడుగా కొండవేన అంజలి గురువారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిటిసి గుండెపురి జమ్మీలాల్, నాయకులు కందుకూరి అంబేద్కర్, పేరాల వీరేష్, సృజన్‌కూమార్, కుర్ర శ్రీనివాస్‌యాదవ్, రవి, దయాకర్, వంశీ, రమేష్, కృష్ణయ్య, సైదులు, తదితరులు పాల్గొన్నారు.

## ఎన్ఎస్‌యుఐ మండల కోఆర్డినేటర్‌గా బోడ వెంకటేశ్



తిరుమలగిరి, సెప్టెంబర్ 01, మనం న్యూస్: మండల కోఆర్డినేటర్‌గా పట్టణానికి చెందిన బోడ వెంకటేశ్ ను ఎన్ఎస్‌యుఐ జిల్లా అధ్యక్షుడు కందుకూరి అంబేద్కర్ నియమించారు. ఈ సందర్భంగా ఎన్నికైన వెంకటేశ్ మాట్లాడుతూ. విద్యార్థుల సమస్యలపై నిరంతరం పోరాటం చేస్తానని, రానున్న సార్వత్రిక ఎన్నికల్లో కాంగ్రెస్‌పార్టీ గెలుపే లక్ష్యంగా పని చేస్తానని, తన ఎన్నికకు సహకరించి ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలిపారు.

## హుజూర్‌నగర్‌కు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం మంజూరు

- ప్రజలకు మెరుగైన వైద్యసేవలు
- ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డి



హుజూర్‌నగర్, సెప్టెంబర్ 1, మనంన్యూస్: హుజూర్‌నగ ర్ మున్సిపల్ పరిధిలో ప్రజల కు మెరుగైన వైద్యసేవలు అం దిచేందుకే కొత్తగా ప్రాథమిక ఆరోగ్య కేంద్రంను మంజూరు చేయించినట్లు ఎమ్మెల్యే శానం పూడి సైదిరెడ్డి తెలిపారు. ఎ మ్మెల్యే క్యాంపు కార్యాలయం లో శుక్రవారం జరిగిన సమా వేశంలో ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డి మాట్లాడుతూ..... హుజూ ర్‌నగర్ మున్సిపల్ పరిధిలో ఇప్పటికే 100పడకల ఆసుపత్రి ద్వా రా వైద్యసేవలు అందిస్తున్న అర్బన్ ప్రజలకు మెరుగైన వైద్య సేవలందించే లక్ష్యంతో పీహెచ్‌సీ మంజూరు చేయించి పూర్తిస్థాయి వై ద్యసిబ్బంది అందుబాటులో ఉండి ప్రజలకు వైద్యసేవలందిస్తార న్నారు. పీహెచ్‌సీ మంజూరు చేయడం పట్ల ముఖ్యమంత్రి కేసీఆర్, రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి హరీష్‌రావుకు ఆయన కృతజ్ఞ తలు తెలిపారు.

## ఓజో ఫౌండేషన్ ఆద్వర్యంలో నిరుపేద కుటంబానికి ఆర్థికసాయం



హుజూర్‌నగర్, సెప్టెంబర్1, మనంన్యూస్: పట్టణంలోని 15వ వార్డు తిలక్‌నగర్ నిరుపేద కుటుంబానికి చెందిన అంద్రపాల్ ఇటీవల అనారోగ్యంతో మతి చెందగా ఆ కుటుంబానికి ఓజో ఫౌండేషన్ ఆధ్వర్యంలో రూ. 5వేల రూపాయల ఆర్థికసాయాన్ని శుక్రవారం ఫౌండేషన్ నియోజకవర్గ ఇంచార్జ్ కుక్కల వెంకన్న చేతుల మీదుగా అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... నియోజకవర్గ వ్యాప్తంగా ఓజో ఫౌండేషన్ ద్వారా ఎన్నో సామాజిక సేవ కార్యక్రమాలు చేపడుతున్నామన్నారు. వచ్చే ఎన్నికలలో పిలుట్ల రఘు ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీలో ఉంటారని ప్రతిఒక్కరూ రఘు అన్నకు అండగా ఉండి గెలిపించుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ సభ్యులు దగ్గుపాటి బాబురావు, ఆవులపాటి శ్రీను, సాయివిరాట్, తిరపతి, శివారెడ్డి, సైదులు, జోష్, వినయ్, సునీల్, అంజి, నరేందర్ తదితరులు పాల్గొన్నారు.

# హత్య కేసులో ఐదుగురికి జీవితఖైదు



సూర్యాపేట, సెప్టెంబర్ 01, మనం ప్రతినిధి: సూర్యాపేట జిల్లా మునగాల మండలం నర్సింహుల గుడెం గ్రామ సర్పంచ్ జూలకంటి పులింధర్‌రెడ్డి హత్య కేసులో ఐదుగురికి జీవిత ఖైదును విధిస్తు జిల్లా కోర్టు శుక్రవారం తుది తీర్పును వెల్లడించింది. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ రాజేంద్ర ప్రసాద్ వివరాలను తెలిపారు. 2014 జనవరి 30న కోదాడ జాతీయ రహదారిపై 6 నిందితులు దారుణంగా సర్పంచ్‌ను హత్య చేశారు. దీనికి సంబంధించి కుటుంబ సభ్యులు పిర్యాధుమేరకు అప్పటి ధర్యాప్తు అధికారి నేరం సంఖ్య 28/2014యు/ఎస్ 147, 148, 120(బి), 153(ఎ) 302, 307, 201, ఆర్/డబ్ల్యూ 149 ఐపిసి 7(1), క్రిమినల్ లా అమాండమెంట్ యాక్ట్ 1923 ప్రకారం నిందితులను గుర్తించి, తొమ్మిది మందిని రిమాండ్‌కు పంపడం జరిగిందని, ఇందులో భాగంగా 31 మంది సాక్షులను, బాధితులను, నిందితులను విచారించిన జిల్లా కోర్టు ఆరుగురు నేరస్తులే హత్య చేసినట్లు గుర్తించి యావజ్జీవ కారాగార శిక్షను విధిస్తు సూర్యాపేట జిల్లా ప్రిన్సిపల్స్ సెషన్స్ న్యాయమూర్తి జి రాజగోపాల్ శుక్రవారం తీర్పును ఇవ్వడం జరిగిందని పేర్కొన్నారు. అయితే ఆరుగురు నిందితులలో విచారణ సమయంలో జలీల్ మృతి చెందాడని, మిగిలిన ఐదుగురికి శిక్ష ఖారారు చేసినట్లుతెలిపారు. శిక్ష ఖరారు అనంతరం నిందితులను జైలుకు పంపడం జరుగుతుందన్నారు. జీవిత ఖైదు నిందితులు షేక్ షబ్బీర్, కొప్పుల లక్ష్మీ నారాయణ, షేక్ ఇబ్రహీం, మాతంగి శ్రీను, దూళిపాల నరేందర్. అనంతరం బాధితుల పక్షాన కేసును వాధించిన పిపి శ్రీవాణిని కోదాడ డీఎస్పీ ప్రకాశ్ సన్మానించారు. అప్పటి పిపి వెంకటేశ్వర్లు కేసు పర్యవేక్షణ చేసిన డీఎస్పీ, ఇన్స్‌పెక్టర్, కోర్టు డ్యూటీ వెంకటరమణ, లైజన్ ఆఫీసర్ సురేంద్ర బాబులను ఎస్పీ అభినందించారు.

# మోహన్‌సాయిని ప్రతి విద్యార్థి ఆదర్శంగా తీసుకోవాలి

- ఎండీఆర్ విద్యాసంస్థల చైర్మన్ మేరెడ్డి దామోదర్‌రెడ్డి



హుజూర్‌నగర్, సెప్టెంబర్ 1, మనంన్యూస్: పట్టణంలోని ఎండీఆర్ ఉన్నత పాఠశాలలో చదువుకున్న ఆకుల మోహన్‌సాయి అనలాగ్ అస్ట్రోనాట్‌లో శిక్షణ పొంది ఇటీవల విజయవంతమైన చంద్రయాన్-3 టీంలో మనప్రాంత వాడిగా ఉండడం ఎంతో గరవంగా ఉందని మోహన్‌సాయిని ప్రతివిద్యార్థి ఆదర్శంగా తీసుకోవాలని ఎండీఆర్ విద్యాసంస్థల చైర్మన్ మేరెడ్డి దామోదర్‌రెడ్డి అన్నారు. శుక్రవారం ఎండీఆర్ ఉన్నత పాఠశాలలో మోహన్‌సాయికి అభినందన సభ ఏర్పాటు చేసి ఆయనను ఘనంగా శాలువ, షీల్డ్‌తో సత్కరించారు. ఈ సందర్భంగా మేరెడ్డి దామోదర్‌రెడ్డి మాట్లాడుతూ. విద్యాసంస్థలు స్థాపించి 40సంవత్సరాల కాలంలో ఎంతోమంది విద్యార్థులను వివిధ స్థాయిలలో తీర్చిదిద్దామన్నారు. మోహన్‌సాయి మాట్లాడుతూ. ప్రాథమిక స్థాయి నుండే ప్రయోగాలు చేయడం అంటే ఇష్టమని ఆ ఆసక్తితోనే అనలాగ్ అస్ట్రోనాట్ ప్రయాణాన్ని ఏ విధంగా మొదలుపెట్టి విజయం సాధించానో విద్యార్థులకు వివరించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపల్ నలబోలు భూపాల్‌రెడ్డి, ఏవో పింగళి నర్సిరెడ్డి, మోహన్‌సాయి తల్లిదండ్రులు నాగజ్యోతి, శ్రీనివాస్, రామకృష్ణ, ఆకుల రాము, పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# విఓఏల జీతాల పెంపు హర్షనీయం

- సీఎం కేసీఆర్, మంత్రి హరీష్‌రావుల చిత్రపటాలకు పాలాభిషేకం



నంగునూరు, సెప్టెంబర్ 01, మనం న్యూస్: నిత్యం ప్రజా శ్రేయస్సు కోసం తపనపడే మంత్రి హరీష్‌రావు సిద్దిపేట నియోజకవర్గ ఎమ్మెల్యేగా ఉండడం మన పూర్వజన్మ సుకృతమని మాజీ ఎంపిపి జాప శ్రీకాంత్‌రెడ్డి, ఆయిల్‌పామ్ రైతు వెల్ఫేర్ రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎడ్ల సోమిరెడ్డిలు అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలో వివఓల జీతాలు పెంచుతూ ప్రభుత్వం నిర్ణయించడం పట్ల విఓఏల ఆధ్వర్యంలో సీం కేసీఆర్, మంత్రి హరీష్‌రావుల చిత్రపటాలకు పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కింది స్థాయిలో పని చేసే ఉద్యోగులను గుర్తించి వారిని ఆదుకోవడంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ముందుంటుందన్నారు. వచ్చే ఎన్నికల్లో మంత్రి హరీష్‌రావుకు అత్యధిక మెజార్టీతో గెలిపించి దేశంలోనే అగ్రస్థానంలో నిలుపుతామన్నారు. ఏ సంక్షేమ పథకం వచ్చినా ముందుగా సిద్దిపేటలో అమలు కావడం జరుగుతుందని, పార్టీలకు అతీతంగా సంక్షేమ పథకాలను అందిస్తున్న ఏకైక ప్రభుత్వం తెలంగాణ ప్రభుత్వమన్నారు. అనంతరం ఒకరినొకరు స్వీట్లు తినిపించుకుంటూ సంబరాలు జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో నంగునూరు పిఎసిఎస్ ఛైర్మన్ కోల రమేష్ గౌడ్, తెరాస మండల పార్టీ అధ్యక్షులు అనగోని లింగం గౌడ్, నాయకులు జయపాల్‌రెడ్డి, ఏపియం ఆంజనేయులు, సిసిలు లింగం , శ్రీనివాస్, మల్లేశం, సాయిలు, సిబ్బంది బాల్‌రాజు, అద్యక్షులు శ్రీశైలం, విఓఏలు కిష్టారెడ్డి, విజయ్, అయోధ్య, భాగ్యలక్ష్మి, స్వరూప, సుజాత తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులు సాంకేతిక విద్యను అలవర్చుకోవాలి

- ఇందూర్ కళాశాలలో ఘనంగా ఓరియంటేషన్ డే






సిద్దిపేట అర్బన్, సెప్టెంబర్ 01, మనం న్యూస్: విద్యార్థులు సాంకేతికతతో కూడిన విద్యను అలవర్చుకోవాలని జెన్‌టియు హైదరాబాద్ ఇంజనీరింగ్ కళాశాల మాజీ ప్రిన్సిపల్ ఎ. వినయబాబు అన్నారు. శుక్రవారం సిద్దిపేట అర్బన్ మండలం పొన్నాల శివారులోని ఇందూర్ ఇంజనీరింగ్ కళాశాలలో ఇంజనీరింగ్ ప్రథమ సంవత్సరం విద్యార్థులకు ఓరియంటేషన్ డే కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన వినయబాబు మాట్లాడుతూ ఇంజనీరింగ్ కోర్సుకు మంచి భవిష్యత్తు ఉందని, పోటీ రంగంలో నిలదొక్కుకొని తల్లిదండ్రుల పేరు నిలబెట్టాలన్నారు. కాలానుగుణంగా ఇంజనీరింగ్ కోర్సు, సిలబస్‌లో మార్పులు జరుగుతున్నాయని, వాటికి అనుగుణంగా అప్‌డేట్ కావాలని విద్యార్థులకు సూచించారు. కళాశాల సెక్రటరీ, కరస్పాండెంట్ కృష్ణారావు మాట్లాడుతూ ఇందూర్ కళాశాల స్థాపించిన నాటి నుండి విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించాలనే లక్ష్యంతో ముందుకు వెళ్తుందని, ఇప్పటికే ఎంతో మంది విద్యార్థులకు ఉపాధి అవకాశాలను సైతం అందించడం జరిగిందన్నారు. తల్లిదండ్రుల నమ్మకాన్ని వమ్ము చేయకుండా విద్యను అందిస్తున్నామన్నారు. కళాశాల చైర్మన్ ప్రదీప్‌రెడ్డి మాట్లాడుతూ జిల్లాలో ఇందూర్ ఇంజనీరింగ్ కళాశాల అన్ని సౌకర్యాలతో విద్యార్థులకు విద్యనందిస్తుందన్నారు. ఈ సంవత్సరం 183 మంది విద్యార్థులకు ఆయా విభాగాల్లో క్యాంపస్ ప్లేస్‌మెంట్‌లు పొందినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో కళాశాల డైరెక్టర్లు రవీంద్రరావు, విభాగాల అధిపతులు ప్రవీణ్, స్టాన్లీ, ప్లేస్‌మెంట్ ఆఫీసర్ పాండురంగం, డా. యాదయ్య, అస్మా జెబీన్, మంగమ్మ, పిఆర్ఓ బొడ్డు రఘు తదితరులు పాల్గొన్నారు.

## దుర్వాసనతో ప్రజలు అవస్థలు



నడిగుడెం, సెప్టెంబర్ 01, మనం న్యూస్: మండల కేంద్రంలోని బ్రహ్మం గారి దేవాలయం కోట మధ్యలో ఉన్న రహదారి నుండి వచ్చే మురుగు నీరు నెలలు తరబడి నిలువ ఉండటంతో అటుగావెళుతున్న రైతులు, అటు వెళ్లే పాఠశాల విద్యార్థులకు దుర్వాసన వెదజల్లి దోమలు క్రీములు, కీటకాలు వస్తున్న ఎవరు పట్టించుకోవడంలేదని స్థానిక ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైన అధికారులు స్పందించి మురుగుకాలువను మరమత్తు చేసి ప్రజలు రోగాల బారిన పడకుండా చూడాలని కోరుతున్నారు.

## ధనియాకుల లక్ష్మమ్మకు కన్నీటి వీడ్కోలు



పెన్‌పహాడ్, సెప్టెంబర్ 01, మనం న్యూస్: మండల పరిధిలోని నాగులపాటి అన్నారం గ్రామానికి చెందిన ధనియాకుల గురువయ్య సతీమణి, సిపిఎం నాయకురాలు ధనియాకుల లక్ష్మమ్మ గురువారం అనారోగ్యంతో చికిత్స పొందుతూ మృతి చెందగా ఆమె మృతదేహాన్ని శుక్రవారం పలువురు ఆ పార్టీ నాయకులు నివాళులు ఆర్పించి పూలమాలలు వేశారు. అనంతరం అంత్యక్రియల్లో పాల్గొన్నారు. ఈ ర్యాలీలో మాజీ మిర్యాలగుడ శాసన సభ్యులు జూలకంటి రంగారెడ్డి, నాయకులు మల్లు లక్ష్మి, మల్లు నాగార్జున, వెంకటేశ్వర్లు, జడ్పీటిసి అనిత, యుగేంధర్, భుజంగరావు, సురేష్‌రావు, జుట్టుకొండ సత్యానారాయణ, జానకీరాంరెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, నాగార్జున, కోటమ్మ, సత్యానారాయణ, పరందాములు తదితరులు పాల్గొన్నారు.

## క్రీడలతోనే మానసిక ఆనందం



తుంగతుర్తి, సెప్టెంబర్ 01, మనం న్యూస్: పాఠశాల స్థాయినుండే విద్యార్థులకు క్రీడలతోనే మానసిక ఉల్లాసం లభిస్తుందని డిసిసిబి డైరెక్టర్ గుడిపాటి సైదులు అన్నారు. శుక్రవారం మండల పరిధిలోని బాలుర గురుకుల పాఠశాలలో క్రీడా పోటీలను ప్రారంభించారు. ఈ సందర్భంగా రెండురోజులపాటు నిర్వహించబోయే ఈ పోటీల్లో అన్ని రకాల ఆటలు జరుగుతాయని, ఉత్తమ ప్రతిభను కనబర్చిన విద్యార్థులను జిల్లా స్థాయి ఆటల పోటీలకు ఎంపిక చేయడం జరుగుతుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ బోయిని లింగయ్య, ప్రిన్సిపాల్ కొండగడుల యాకయ్య, సుభాషిణి, కళమ్మ, శ్రీనివాస్, జ్యోతి రవీందర్ తదితరులు పాల్గొన్నారు.

## ఇంటింటికి స్వచ్ఛమైన నీరు అందిస్తున్న బిఆర్ఎస్



సూర్యాపేట టౌన్, సెప్టెంబర్ 01, మనం న్యూస్: రాష్ట్ర ప్రభుత్వం ప్రతి ఇంటికి స్వచ్ఛమైన నీరును అందిస్తుందని, మూడు లక్షల ఎకరాలకు సాగునీరు అందిస్తుందని రాజ్యసభసభ్యుడు బడుగుల లింగయ్య యాదవ్ అన్నారు. శుక్రవారం స్థానిక పబ్లిక్ క్లబ్ ఆడిటోరియంలో ఏర్పాటుచేసిన యాదవుల ఆత్మీయ సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. వందల కోట్లు ఇచ్చిన ఇవ్వని రాజ్యసభ సభ్యుడి పదవిని ఒక చాయి ఖర్చులేకుండా మంత్రి గుంటకండ్ల జగదీష్‌రెడ్డి సహాకారంతో యాదవబిడ్డనైన తనకు ఇచ్చారనితెలిపారు. 76 ఏళ్ల స్వాతంత్ర్య భారత దేశంలో ఏ ప్రభుత్వం గుర్తించని యాదవులను తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి కేసిఆర్ గుర్తించి ఎన్నో విధాలుగా వారి సంక్షేమానికి పెద్దపీట వేశారన్నారు. మంత్రి సారథ్యంలోనే సిఎం చేతుల మీదుగా ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలను ప్రారంభించుకోవడం జరిగిందని, బీసి వర్గానికి చెందిన వ్యక్తికి జిల్లా గ్రంథాలయాల సంస్థ చైర్మన్ పదవి ఇచ్చారని, మున్సిపాలిటీ చైర్మన్‌గా జనరల్ స్థానంలో ఎస్సీ వర్గానికి చెందిన మహిళకు ఇవ్వడం జరిగిందని, యాదవ బిడ్డ వట్టె జానయ్య యాదవ్‌కు డిసిఎంఎస్ చైర్మన్ పదవి మంత్రి సహకారంతో ఇచ్చారని పేర్కొన్నారు. మంత్రిని ఓడించేందుకు కుట్రలో భాగంగా బిజేపి, కాంగ్రెస్ పార్టీలో వట్టె జానయ్యయాదవ్ ఇరుక్కున్నాడని తెలిపారు. బిఆర్ఎస్ పార్టీల ఉంటు పార్టీని దెబ్బ కొట్టాలని చూస్తే ఊరుకునేదిలేదని, వచ్చే ఎన్నికల్లో ఉమ్మడి నల్లగొండ జిల్లాలోని 12 స్థానాలను గెలుస్తామని అన్నారు. యాదవుల మంతాకలిసికట్టుగా ముందుకు పోదామని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో దావుల వీర ప్రసాద్, మన్నె లక్ష్మి, నరసయ్య, కోడి సైదులు, జటంగి వెంకటేశ్వర్లు, చౌడయ్య, సైదులు, సతీష్, కృష్ణ, పలు మండలాల యాదవ ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# మతోన్మాద బిజెపిని ప్రతిఘటించండి

- మోడీతో రాజీ పడ్డ కేసీఆర్
- లౌకిక శక్తుల సమీకరణే లక్ష్యం
- సిపిఎం కేంద్ర కమిటీ సభ్యులు జి.నాగయ్య

మహబూబాబాద్, సెప్టెంబర్ 01, (మనం న్యూస్): దేశంలో బిజెపి పాలనలో అన్ని రాష్ట్రాల్లో మతోన్మాదం పెరిగిపోయిందని దేశ ప్రజల సామాజిక, ఆర్థిక, ప్రాణ భద్రతకు ముప్పు వాటిల్లుతుందని ప్రత్యామ్నాయ రాజకీయాల వైపు ప్రజలు చూస్తున్నారని, ప్రధాని నరేంద్ర మోడీతో ముఖ్యమంత్రి కేసీఆర్ రాజీ పడ్డారని, లౌకిక శక్తులను సమీకరించి బిజెపి ఓటమి లక్ష్యంగా ప్రజలు సిద్ధం కావాలని సిపిఎం కేంద్ర కమిటీ సభ్యు లు జి. నాగయ్య పిలుపునిచ్చారు. శుక్రవారం సిపిఎం కార్యాలయంలో నిర్వహించిన సిపిఎం మహబూబాబాద్ జిల్లా విస్తృతస్థాయి సమావేశం సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు శెట్టి వెంకన్న అధ్యక్షతన నిర్వహించారు. ఈ సమావేశంలో నాగయ్య మాట్లాడుతూ . స్వతంత్ర భారతావనిలో బిజెపి పాలనలోనే కనీ విని ఎరగని రీతిలో వివిధ రాష్ట్రాల్లో మైనార్టీలపై దాడులు, దౌర్జన్యాలు, అత్యాచారాలు పెరిగిపోయాయి అని అన్నారు. దేశంలో మణిపూర్ , అస్సాం, హర్యానా, ఉత్తర ప్రదేశ్ మహారాష్ట్ర, గుజరాత్ రాష్ట్రాలలో పర మతస్తులపై దాడులు దౌర్జన్యాలు పెరిగిపోతున్నాయని అన్నారు. మతోన్మాద శక్తుల మూలంగా దేశ ఆర్థిక భద్రతకు ముప్పు వాటిల్లుతుందని అన్నారు. బిజెపి ప్రభుత్వం దేశ సంపదను కార్పొరేట్ల శక్తులకు దోచిపెడుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ తొమ్మిదేళ్ల కాలంలో ధరలు ఆకాశాన్నంటాయని అల్లం, వెల్లుల్లిపాయ 350 రూ. టమాటా రెండు వందలకు చేరిందని ఆవేదన వ్యక్తం చేశారు. దేశ జీడీపీ రోజుకు పడిపోతుందని ప్రధాని ప్రజలను తప్పుదోవ పట్టించే విధంగా జిడిపి పెరుగుతుందని తప్పుడు ప్రచారం చేస్తున్నాడని విమర్శించారు. దశాబ్ద కాలంలో ఉపాధి ఉద్యోగాల లేక యువత శక్తి నిర్వీర్యం అవుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. నిరుద్యోగం 7.5% పెరిగిందని అన్నారు. కేంద్రం పరిధిలోని రైల్వేలు, ఎల్ఐసి, విమానయానం కేంద్రీయ విద్యాలయాలు, విద్యా, వైద్య రంగాలలో లక్షల ఉద్యోగాలు ఖాళీగా ఉన్నాయని అన్నారు. బిజెపి పాలిత రాష్ట్రాలలో ప్రజలు తిరుగుబాటు సిద్ధమవుతున్నారని బిజెపికి గడ్డుకాలం దాపురించిందని అన్నారు. దేశంలోని అటవీ సంపాదనను కార్పొరేట్ వ్యక్తులకు అమ్మి వేసేందుకే అటవీ చట్టాలను సవరించారని విమర్శించారు. బిజెపి అధికారంలోకి వచ్చిన ఈ దశాబ్ద కాలంలో దేశంలో 18 లక్షల కోట్ల రూపాయలను కార్పొరేట్లకు రాయితీలు ఇచ్చారని విమర్శించారు. బిజెపి విధానం, పరిపాలన దేశభద్రతకు ముప్పు తెచ్చే విధంగా ఉందని అన్నారు. దేశంలోని రక్షణ పారిశ్రామిక , ప్రభుత్వ రంగ సంస్థలైన ఈ డి, సి బి ఐ, ఆర్ బి ఐలను దుర్వినియోగం చేస్తూ బీజేపీని విమర్శించే రాష్ట్రాలపై, మేధావులపై, విద్యావంతులపై, జర్నలిస్టులపై దాడులు దౌర్జన్యాలు చేస్తూ అక్రమ కేసు పెడుతున్నారని విమర్శించారు. రాష్ట్రంలో కెసిఆర్ ఇంతకాలం బిజెపికి వ్యతిరేకంగా నిలిచినట్లు నటించాడని తన కూతురు అరెస్ట్ నిలుపుదల కోసం బిజెపితో రాజీ పడ్డారని విమర్శించారు. రాష్ట్రంలో మునుగోడులో కమ్యూనిస్టుల సహకారంతోనే గెలిచిన ముఖ్యమంత్రి కేసీఆర్ భవిష్యత్తులో మిత్రత్వం కొనసాగుతుందని చెప్పి ఒంటరిగా ఎమ్మెల్యే టికెట్లు ప్రకటించి ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నారని విమర్శించారు. కెసిఆర్ విధానాలు బిజెపికి అనుకూలంగా ఉన్నాయని, బిజెపితో భవిష్యత్తులో పొత్తుకు అంట కాగుతున్నట్టు కనిపిస్తుందని విమర్శించారు. బిజెపితో అంటకాగే ఏ శక్తులతో కమ్యూనిస్టులకు మిత్రుత్వం ఉండదని స్పష్టం చేశారు. దేశంలో ఏర్పడిన ఇండియా కూటమిలో కమ్యూనిస్టులు ఉన్నారని అన్నారు. ఇండియా కూటమిలో పాట్నా సభలో 16 పార్టీలు, బెంగళూరు సమావేశంలో 26 పార్టీలు, పాల్గొనగా బొంబాయి సమావేశంలో 28 పార్టీలు పాల్గొన్నాయని అన్నారు. భవిష్యత్తులో కాంగ్రెస్తో పరస్పర ఒప్పందాలు ఉండవచ్చని దేశంలో కాంగ్రెస్ బిజెపి నువ్వా నేనా అన్నట్లుగా పోటీ పడుతున్నాయని ఇందులో లౌకిక శక్తులను ఏకం చేస్తూ కాంగ్రెస్ పక్షాన నిలవాలని ప్రజలు ఆకాంక్షిస్తున్నారని అన్నారు. కాంగ్రెస్, వామపక్షాల పొత్తుపై త్వరలో తేలుస్తామని, కలిసి పోటీ చేస్తామని నాగయ్య అన్నారు. శత్రువు కు శత్రువు మిత్రుడు అన్నట్లుగా వామపక్షాలు కాంగ్రెస్ భవిష్యత్తులో కలిసి పోటీ చేసే అవకాశం ఉందని నాగయ్య తెలిపారు.- ప్రజా వ్యతిరేక విధానాలపై పోరాటాలు ఉధృతం చేయాలిజిల్లా కార్యదర్శి సాధుల శ్రీ నివాస్ పాలకవర్గాల అవలంబిస్తున్న ప్రజా




వ్యతిరేక విధానాలు ధరల పెరుగుదలపై సిపిఎం దశల వారి పోరాటాలకు సిద్ధమవుతుందని సిపిఎం జిల్లా కార్యదర్శి సాదుల శ్రీనివాస్ తెలిపారు సిపిఎం ఆధ్వర్యంలో సెప్టెంబర్ నాలుగున గ్రామస్థాయిలో శాఖల స్థాయిలో నిరసన ప్రదర్శనలు ఉంటాయని అన్నారు .సెప్టెంబర్ 5న మండల కేంద్రాలలో ధరల పెరుగుదలపై పాలకుల విధానంగా నిరసన ప్రదర్శనలు ఉంటాయని అన్నారు. పది నుంచి 17వ తేదీ వరకు తెలంగాణ సాయుధ పోరాట వారోత్సవాల్లో భాగంగా చాకలి ఐలమ్మ వర్ధంతి సభలు నిర్వహిస్తామని 17న తెలంగాణ సాయుధ పోరాట వారోత్సవాలను ఘనంగా నిర్వహిస్తామని పోరాటాన్ని ప్రజలకు వివరిస్తామని శ్రీనివాస్ తెలిపారు. రాష్ట్రంలో ప్రజా పోరాటాల ఫలితంగానే అంగన్వాడీల వయోపరిమితి, వివో ల వేతనాల పెంపు, వీఆర్ఏల వేతనాల పెంపు, ఆర్టీసీ ఉద్యోగుల విలీనాలు, టీచర్ల బదిలీల ప్రక్రియ ప్రారంభం అయ్యాయని అన్నారు. అలాగే పేదలకు దక్కాల్సిన డబ్బులు గృహాలు ఇంటి నెంబర్లు ఇళ్ల స్థలాల పంపిణీ కౌలు రైతులకు రైతుబంధు పంపిణీ భూ పంపిణీ అర్హులైన పేదలకు సంక్షేమ పథకాలు అమలుపై సిపిఎం దశల వారి పోరాటాల నిర్వహిస్తుందని స్పష్టం చేశారు ఈ సమావేశంలో సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు సూ ర్ణపు సోమయ్య, ఆకుల రాజు, గునిగంటి రాజన్న, కందునూరు శ్రీను, ఆంగోతి వెంకన్న జిల్లా వ్యాప్తంగా వచ్చిన శాఖ కార్యదర్శి ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

## తోటి జర్నలిస్టుకు ఆర్థిక చేయూత



తొర్రూరు, సెప్టెంబర్ 01, (మనం న్యూస్): తొర్రూరు వర్కింగ్ జర్నలిస్టుగా కొనసాగుతున్న (క్రైమ్ న్యూస్ రిపోర్టర్) రెడ్డబోయిన దిలీప్ ఆరోగ్యపరంగా జాండీస్ ఎక్కువ కావడంతో గత మూడు నెలల నుండి మెడిసిన్ వాడుతూ ఆర్థికపరంగా ఇబ్బందులు పడుతున్నాడు. దీంతో తోటి వర్కింగ్ జర్నలిస్టు మిత్రులు ఎవరికి తోచిన సహాయం వారు అందజేయగా ఆ మొత్తాన్ని శుక్రవారం విశ్రాంతి భవనంలో రెడ్డబోయిన దిలీప్కు తోటి సహచర జర్నలిస్టులు ఆర్థికచేయుత అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సమస్యలలో ఉన్న తోటి జర్నలిస్టు మిత్రులకు అండగా ఉండి సహకారం అందించాలని అన్నారు. ఆర్థిక చేయూతనందించిన వారిలో కొమ్మనబోయిన యాకయ్య, చేను రామకృష్ణ,అంకం సురేష్, పస్తం సాంబ, వీరాంజనేయులు, పూర్ణ చందర్, అమీర్, వేర్పుల మహేష్, బాణాల బిక్షపతి, పొడగంటి శేఖర్, కటకం రమేష్, కొమ్ము దేవేందర్, ఉడుగులు ఐలయ్య, పున్నం సారయ్య, బూరుగు శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

## కిసాన్ బచావో - భారత్ బచావో




- 7న కురవి మండలంలో 'రైతు రణభేరి సభ'

కురవి, సెప్టెంబర్ 01, (మనం న్యూస్): కురవి మండల కేంద్రంలోని సిపిఐ కార్యాలయంలో భారత్ బచావో జిల్లా కమిటీ ఆధ్వర్యంలో డోర్నకల్ నియోజకవర్గం స్థాయి ప్రతినిధుల సమావేశం పొట్ల నాగేశ్వరరావు అధ్యక్షతన జరిగింది. ముఖ్య అతిథిగా జైసింగ్ రాథోడ్ భారత్ బచావో పాల్గొని ప్రసంగించారు. కాంగ్రెస్ పార్టీ నుండి రాజేందర్ . సిపిఐ నుంచి కరణం రాజన్న, సిపిఎం నుంచి ఆమెడనాగయ్య, సామెల్. ప్రముఖ రైతు నాయకుడు మేక దామోదర్ రెడ్డి . భారత్ బచావో రాష్ట్ర నాయకులు వెంగల్ రెడ్డి. దొమ్మటి ప్రవీణ్ కుమార్. ఎండి మదర్, బోడ లక్ష్మణ్, బీమా నాయక్. నీరుడు సామెల్. రజనీకాంత్. పాల్గొని ప్రసంగించారు. కురవి మండలంలో నిర్వహించే రైతు రుణభేరి సభ విజయవంతం గురించి వివిధ రాజకీయ పార్టీల నాయకులను, కుల సంఘాల నాయకులను, ఉద్యోగ ఉపాధ్యాయ కార్మిక సంఘాల నాయకులను సామాజిక ఉద్యమకారులను మేధావులను ఆహ్వానించి రైతు సమస్యలపైన చర్చించారు. డోర్నకల్ నియోజకవర్గస్థాయి సభను కొరివి మండల కేంద్రంలో పెట్టాలని తీర్మానించడం జరిగింది. ఈ సమన్వయ సమావేశంలో కాంగ్రెస్, సిపిఐ, సిపిఎం, లంబాడి హక్కుల పోరాట సమితి, అంబేద్కర్ యువజన సంఘం, ఎమ్మార్పీఎస్. ప్రతినిధులు పాల్గొన్నారు.

## పెన్షన్ ప్రభుత్వ ఉద్యోగి హక్కు

- యుఎస్ పిఎస్ నాయకులు ఎర్ర వెంకన్న

పెద్దవంగర, సెప్టెంబర్ 01, (మనం న్యూస్): పెన్షన్ ప్రభు త్వ ఉద్యోగికి బిక్ష కాదు హక్కు అని యూఎస్పీఎస్ నాయకులు ఎర్ర వెంకన్న, సోమారపు ఐలయ్య అన్నారు, శుక్రవారం రోజున సెప్టెంబర్ ఒకటి విద్రోహ దినం సందర్భంగా హైదరాబాదులో ఇందిరాపార్క్ వద్ద జరిగిన మహాధర్నాలో టిపిటిఎఫ్ మండల నాయకులు చిక్కాల సతీష్ ఆధ్వర్యంలో ఉపాధ్యాయులు పాల్గొన్నారు, ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యారంగ, ఉపాధ్యాయ సమస్యలను వెంటనే పరిష్కరించాలని లేనిపక్షంలో రాబోయే రోజుల్లో ఉద్యమాలను ఉధృతం చేయడానికి టిపిటిఎఫ్ ఎప్పుడు ముందుంటుందని అన్నారు. ధర్నాలో పాల్గొన్న వారిలో పాకనాటి ప్రతాపరెడ్డి, యుటిఎఫ్ నాయకులు గుర్రం శేఖర్, ధర్మారపు రమేష్, డిటిఎఫ్ నాయకులు బొమ్మెర కృష్ణ తదితరులు ఉన్నారు.

# ఆకతాయిల ఆగడాలపై ప్రత్యేక నిఘా

- మహిళల భద్రతకు ప్రతిష్టాత్మకంగా పని చేస్తున్న షీ టీమ్‌లు
- ఫిర్యాదుల స్వీకరణకు ప్రజలకు అందుబాటులో సాంకేతిక పరిజ్ఞానం
- క్యూఆర్ కోడ్ ద్వారా ఉన్న చోటు నుండే వేధింపులపై నిమిషాల్లో ఫిర్యాదు చేయవచ్చు
- ఎస్పి చంద్ర మోహన్

మహబూబాబాద్, సెప్టెంబర్ 01, (మనం ప్రతినిధి): జిల్లా పరిధిలో షీ టీమ్ బృందాలు అధికారుల పర్యవేక్షణలో ఎంతో ప్రతిష్టాత్మకంగా పని చేస్తున్నాయని మహబూబాబాద్ జిల్లా ఎస్పీ చంద్ర మోహన్ అన్నారు. ఎస్పీ కార్యాలయంలో శుక్రవారంనాడు ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో ఎస్పీ మాట్లాడుతూకళాశాలలు, పాఠశాలల్లో చదివే విద్యార్థినులు, మహిళలకు భద్రత కల్పించేందుకు రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన షీ టీమ్‌లు ఆకతాయిల ఆగడాలకు అడ్డుకట్టు వేస్తునాయని ఆయన అన్నారు.రద్దీ ప్రాంతాలు బస్టాండ్లు విద్యాసంస్థల దేవాలయాలుపరిసర ప్రాంతాల్లో షీ టీమ్ పోలీసులు మఫ్టీలో ఉంటూ ఆకతాయిలకు చెక్ పెడుతున్నారన్నారు.మహబూబాబాద్ తొర్రూరు సబ్ డివిజన్ పరిధిలలో షీ టీం పోలీసులు ఆ శాఖ పనితీరుపై బస్ స్టాండ్ రైల్వే స్టేషన్ ముఖ్య కుడలల్లో అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నారని అన్నారు. ప్రస్తుత తరుణంలో మహిళలు అన్ని రంగాల్లో పోటీపడి పనిచేస్తున్నారని తాము పనిచేస్తున్న రంగాల్లో ప్రత్యేక గుర్తింపు సాధిస్తున్నారని అలాంటి వారికి షి టీమ్స్ ఎల్లపుడు అండగా నిలుస్తూ ధైర్యన్ని ఇస్తాయన్నారు.అవగాహన కార్యక్ర మాలు పెంచడం ద్వారా మారుమూల గ్రామీణ ప్రాంత మహిళలు విద్యార్థినులు పోలీసులకు ఫిర్యాదు చేసేందుకు ధైర్యంగా ముందుకు వస్తారని షీ-టీమ్ చేపడుతున్న అవగాహన కార్యక్రమాలు ప్రజల ఆదరణ పొందుతున్నాయని ఎస్పీ అన్నారు.తమకు వచ్చిన ఫిర్యాదులను స్వీకరిస్తూ ఆకతాయిల ఆగడాలను వీడియో రికార్డ్ చేయడంతో పాటు కొన్ని సందర్భాల్లో కేసులు సైతం నమోదు చేస్తున్నారన్నారు. ఆకతాయిలు వెంటపడి వేధించడంతో పాటు అసభ్యకరంగా ప్రవర్తిస్తే 100, 112తో పాటు 7901142009,8712656935వాట్సప్ నంబర్‌లో సంప్రదించాలని ఉన్నచోట నుండి ఫిర్యాదు చేయడానికిట్విట జూజీఛ్చి. జౌౌ. జీ వెబ్సైట్లోకి లాగిన్ అవ్వడం ద్వారా ఫిర్యాదు చేయవచ్చని తెలిపారు.బస్టాండ్ పాఠశాలలు కళాశాలల వద్ద మహిళలను వేధించేవారిపై కఠిన చర్యలు తీసుకుంటున్నామని అన్నారు. జిల్లాపరిధిలోని పోలీసు స్టేషన్‌లలో మహిళల రక్షణపై అవగాహన కార్యక్రమాలు నిర్వహించడంతో పాటు పాఠశాలలు కళాశాలల వద్ద షీ -టీమ్ ఫోన్ నంబర్లు తెలిసేలా ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు. ఆకతాయిల వేధింపులపై ఫిర్యాదు చేసేందుకు మహిళలు నిర్భయంగా ముందుకు రావాలని వారి వివరాలు గోప్యంగా ఉంచడం జరుగుతుందని ఎస్పీ అన్నారు.



2023 ఆగస్ట్ నెలలో మహబూబాబాద్ జిల్లా పరిధిలో షి టీమ్స్ వారి వివరాలు షి టీమ్స్ బృందం 1అవగాహన కార్యక్రమాలు - 12షి టీమ్ సభ్యులు ఇప్పటి వరకు సందర్శించిన ప్రాంతాలు 45రిజిస్టర్ చేయించిన కేసులు9రెడ్ హ్యాండెడ్ కేసులు8కౌన్సిలింగ్ చేసినవి13 ఉన్నాయని అన్నారు.జిల్లాలోని తొర్రూరు సబ్ డివిజన్లో ఒక గ్రామంలో ఒక స్కూల్ విద్యార్థి మైనర్ బాలికను తనకు పరిచయం ఉన్న ఒక వ్యక్తి వెంటపడి వేదించగా అమ్మాయి వ్యతిరేకించడంతో అబ్బాయి తన కుటుంబ సభ్యులపై దాడి చేయగా అట్టి వ్యక్తిపై కేసు రిజిస్టర్ చేయించడం జరిగిందన్నారు. తర్వాత ఆ గ్రామంలో మరల ఇటువంటి సంఘటనలు జర గకుండా ఉండటానికి అవగాహన కార్యక్రమాలను నిర్వహించడం జరిగిందన్నారు. జిల్లా కేంద్రంలో ఒక కాలేజీలో చదువుతున్న విద్యార్థిని తను రోజు కాలేజీకి వెళ్లి వచ్చే క్రమంలో పరిచయమైన ఆటో డ్రైవర్ తనను ట్రాప్ చేయగా అట్టి వ్యక్తిపై కేసు రిజిస్టర్ చేయించడం జరిగిందనిజి ల్లాలోని ఒక మండలంలో ఒక వివాహిత మహిళ యొక్క ఫోటోలను వారి బంధువు ఒకతను మార్ఫింగ్ చేసి తన కుటుంబ సభ్యులకు పంపి ఇబ్బంది పెట్టగా సదరు వ్యక్తిని గుర్తించి కేసు రిజిస్టర్ చేయించడం జరిగిందని ఒక కాలేజీ విద్యార్థిని తన దూరం బంధువు అయిన ఒక వ్యక్తి వెంటపడి కాలేజీకి వచ్చి ఇబ్బంది పెట్టగా అట్టి వ్యక్తిపై కేసు రిజిస్టర్ చేయించడం జరిగిందనిబస్టాండ్ ఏరియాలలో విద్యార్థినులను ఈవిటీజింగ్ చేస్తుండగా వారిని రెడ్ హ్యాండెడ్‌గా పట్టుకొని కౌన్సిలింగ్ చేయడం కొన్ని సందర్భాల్లో కేసులు చేయించడం కూడా జరిగిందన్నారు.ఞజిల్లా కేంద్రంలోని కొన్ని ఏరియాలలో సినిమా థియేటర్ పరిసర ప్రాంతాలలో ఉండే యువ త చెడు అలవాట్లకు ముఖ్యంగా గంజాయి మత్తుకు బానిస అవుతున్నారని చదువుకోవాల్సిన వయసులో మైనర్లు ఈ విధంగా దొంగతనాలకు పాల్పడడం మత్తు పదార్థాలకు బానిసవ్వడం మహిళలపై వేధింపులకు పాల్పడటానికి వెనుకాడటం లేదుని ఇటువంటి వాటి కాలేజీలు హాస్టల్‌లు గ్రామాలలో కూడా అవగాహన కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని ఎస్పీ అన్నారు.

# ఆక్రమణలను ఎవరికి వారే తొలగించుకోవాలి

- మున్సిపల్ కమిషనర్ పి.సరస్వతి

తొర్రూర్, సెప్టెంబర్ 01, (మనం న్యూస్): రోడ్డుకు ఇరువైపులాఉన్న ఆక్రమణలను తొలగించుకోవాలని మున్సిపల్ కమిషనర్ పి సరస్వతి అన్నారు శుక్రవారం కమిషనర్ శానిటేషన్ పర్యవేక్షణ చేశారు..తొర్రూర్ మున్సిపాలిటీ పరిధిలోని మెయిన్ రోడ్డు అన్నారం రోడ్డు హరిపిరాల రోడ్డు మైబాద్ రోడ్డు. కంటే పాలెం రోడ్డు వ్యాపారస్తులందరూ రోడ్డును ఆక్రమించుకొని వ్యాపారాలు నిర్వహిస్తున్నారు. పాధాచార్లకు వాహనదారులకు ఇబ్బందిగా ఉండడంవల్ల వ్యాపారాలు అడ్వర్టైజ్మెంట్ బోర్డ్స్ తమకు తామే తొలగించుకోవాలని లేనియెడల మున్సిపాలిటీ సిబ్బందిచే తొలగించుచు జరిమానా విధించబడును.మున్సిపాలిటీ చెత్త బండి మీ ఇంటి ముందుకు వచ్చినప్పుడు తడి చెత్త పొడి చెత్త వేరు చేసి ఇవ్వాలన్నారు. బహిరంగ ప్రదేశాల్లో చెత్త వేసినట్లయితే జరిమానా విధించబడుతుందన్నారు. వ్యాపారస్తులు చెత్తను డస్టబిన్‌లో మాత్రమే వేయాలని.. రోడ్ పైన వస్తే సంబందించిన వారికీ జరిమానా విధించబడు ను. ఈ కార్యక్రమంలో టౌన్ ప్లానింగ్ అధికారి శ్రీకాంత్ వార్డ్ ఆఫీసర్లు తదితరులు పాల్గొన్నారు.



## సీపీఎస్‌ను రద్దు చేయాలి

- జాక్టో జిల్లా చైర్మన్ కొరవి సుధాకరా చారి

తొర్రూరు, సెప్టెంబర్ 01, (మనం న్యూస్) : ఉపాధ్యాయ, ఉద్యోగులకు తీవ్ర అన్యాయం చేసే సీపీఎస్ విధానాన్ని రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాలని జాక్టో చైర్మన్ కొరవి సుధాకరాచారి డిమాండ్ చేశారు.సీపీఎస్‌ను రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాలని కోరుతూ జాక్టో ఆధ్వర్యంలో శుక్రవారం డివిజన్ కేంద్రంలో ఆందోళన చేపట్టారు.ఈ సందర్భంగా జాక్టో జిల్లా చైర్మన్ కొరివి సుధాకరా చారి మాట్లాడుతూ. ప్రభుత్వ ఉద్యోగికి పెన్షన్ పొందే హక్కు రాజ్యాంగం కల్పించిందని సిపిఎస్ విధానంతో ప్రభుత్వ ఉద్యోగులు తీవ్రంగా నష్టపోతున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం వెంటనే స్పందించి సిపిఎస్ విధానానికి రద్దుచేసి ఓపీఎస్ విధానాన్ని పునరుద్ధరించాలన్నారు. 2003 డీఎస్సీ వారికి న్యాయం చేయాలన్నారు ప్రభుత్వం వెంటనే పిఆర్సి కమిటీ వేసి ఐఆర్‌ను ప్రకటించాలన్నారు. పండిత్, పీఈటిలకు పదోన్నతులు కల్పించాలన్నారు. మోడల్ స్కూల్ ఉపాధ్యాయుల బదిలీలు త్వరగా చేపట్టాలన్నారు. టీచర్ల పెండింగ్ సమస్యలను పరిష్కరించాలని లేనిపక్షంలో పెద్ద ఎత్తున ఆందోళనలు చేపడతామని హెచ్చరించారు.

## బోధకాలు బాధితులకు యంయండిపి కిట్స్ పంపిణీ

- సర్పంచ్ రావుల విజిత రవిచందర్ రెడ్డి




కేసముద్రం, సెప్టెంబర్ 01, (మనం న్యూస్) : తాళ్లపూసపల్లి గ్రామంలో శుక్రవారం రోజున పల్లెదవాఖానా లో వైద్యాధికారి డాక్టర్ శ్రీలత ఏర్పాటుచేసిన అనారోగ్య నిర్వాహణ, వైకల్యం నివారణ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా గ్రామ సర్పంచ్ రావుల విజిత రవిచందర్ రెడ్డి పాల్గొని బోదకాలు బాధితులకు బకెట్లు, మగ్గులు, సబ్బులను పంపిణీ చేసినారు. సర్పంచ్ రావుల విజితా రవిచందర్ రెడ్డి మాట్లాడుతూ బోదకాలు రాకుండా నివారణ కార్యక్రమాలను వైద్యులు, సిబ్బంది ప్రతి గ్రామంలో అవగాహన కల్పించాలని, వచ్చిన వారికి కూడా తగిన జాగ్రత్తలు పాటించేటట్లు వైద్యులు, సిబ్బంది చూడాలని కోరారు. ఈ కార్యక్రమంలో వైద్యాధికారి డాక్టర్ శ్రీలత, ఏఎన్ఎంలు, ఆశా వర్కర్లు, బాధితులు పాల్గొన్నారు.

## విద్రోహ దినం సందర్భంగా ఉపాధ్యాయుల నిరసన

- సిపిఎస్‌ను రద్దు చేయాలని తహసిల్దార్‌కు వినతి
- పిఆర్టియు మండల శాఖ అధ్యక్షులు గొట్టిముక్కల శ్రీనివాస్ రెడ్డి



పెద్దవంగర, సెప్టెంబర్ 01, (మనం న్యూస్): సెప్టెంబర్ 1 విద్రోహ దినం సందర్భంగా పిఆర్టియు ఆధ్వర్యంలో ఉపాధ్యాయులు నిరసన వ్యక్తం చేశారు. శుక్రవారం రోజున మండలంలోని అన్ని ప్రభుత్వ పాఠశాలలో ఉపాధ్యాయులు నల్ల బ్యాడ్జీలతో విద్రోహ దినం సందర్భంగా పిఆర్టియు మండల అధ్యక్షులు గొట్టిముక్కల శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో నిరసన వ్యక్తం చేశారు. అనంతరం సిపిఎస్ ను రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరణ చేయాలని స్థానిక తాహసీల్దార్‌కు వినతి పత్రాన్ని అందించారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ పిఆర్టియు తరపున నిరంతర పోరాటాన్ని కొనసాగిస్తున్నామని ఎప్పటికప్పుడు సమస్యలపై ఉపాధ్యాయుల భావాలను వ్యక్తపరుస్తూన్నామని తెలిపారు, ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి గంగిశెట్టి రమేష్ కుమార్, రాష్ట్ర బాధ్యులు ప్రభాకర్ రెడ్డి, సోమయ్య, జిల్లా బాధ్యతలు అంజయ్య, వెంకన్న, రాజేష్ కుమార్, నరేందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## భవిష్యత్ కార్యాచరణపై ప్రవీణ్ రావు సమాలోచనలు



పెద్దవంగర, సెప్టెంబర్ 01, (మనం న్యూస్): మండలంలోని వడ్డెకొత్తపల్లి గ్రామంలో మాజీ జడ్పీ ఫ్లోర్ లీడర్, స్థానిక సర్పంచ్ నెమరుగొమ్ముల ప్రవీణ్ రావు నివాసంలో శుక్రవారం రోజున ముఖ్య కార్యకర్తల సమావేశం జరిగింది.ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా పాల్గొన్న ప్రవీణ్ రావు మాట్లాడుతూ నన్ను సర్పంచ్ గా గెలిపించిన వడ్డేకొత్తపల్లి గ్రామ ప్రజలకు ఎప్పటికీ రుణపడి ఉంటానని తెలుపుతూ,, నాయకులు ఎంత గొప్ప వారైనా చివరికి ప్రజలే గెలిపిస్తారని, గ్రామ ప్రజలు ఇచ్చిన అవకాశంతోనే నేను ఈ స్థాయికి వచ్చానని, గ్రామ ప్రజలే నాకు శిరోధైర్యం, ప్రజల మాటలు జవదాటకుండా శిరసావహిస్తానని, కార్యకర్తల, ప్రజల ఇష్టానుసారంగా రానున్న ఎమ్మెల్యే ఎలక్షన్ లలో మీరు ఎటు సపోర్ట్ చేద్దామంటే ఆ పార్టీలోకి వెళదామని, ప్రజల వెంటే నేను ఉంటానని హామీ ఇచ్చారు, గ్రామ ప్రజలందరినీ నా కడుపులో పెట్టుకొని చూసుకుంటానని, మీరు చూపిన దారిలోనే నడుస్తానని, నాకు మనోధైర్యాన్ని నింపిన మీ మాటలేనాకు శాసనాలుగా భావిస్తానని కార్యకర్తలను ఉద్దేశించి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు చిలుసాని మల్లేష్, సీనియర్ నాయకులు యువజన సంఘాల ప్రతినిధులు, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## వివోఏల జీతాల పెంపు హర్షనీయం

- సీఎం కేసీఆర్, మంత్రి ఎర్రబెల్లి చిత్రపటాలకు పాలాభిషేకం

తొర్రూరు, సెప్టెంబర్ 1, (మనం న్యూస్): రాష్ట్రంలోని మహిళా సంఘాల సహాయకుల వివోఏ లకు రక్షాబంధన్ కానుకగా వేతనాల పెంపు చేయడంపై మండలంలోని పలు గ్రామాల వివోఏలు సీఎం కేసీఆర్, రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావుల చిత్రపటాలకు శుక్రవారం క్షీరాభిషేకం చేశారు.ఈ సందర్భంగా వివోఏల సంఘం అధ్యక్షుడు సనికినేని శ్రీనివాస్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి కేసీఆర్ రాఖీ పండుగ కానుకగా విలేజ్ ఆర్గనైజేషన్ అసిస్టెంట్‌లకు జీతాల పెంపు చేయడం హర్షనీయమన్నారు. జీతాల పెంపుకు కృషిచేసిన మంత్రి దయాకర్ రావుకు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏపిఎం ఉపేందర్,వివోఏ ల సంఘం ప్రధాన కార్యదర్శి అనుమాండ్ల మంజుల,కోశాధికారి ఎస్.కె సక్కీన, ఉపాధ్యక్షులు ఈదునూరి రవీందర్, ఓబి లు మమత, సంధ్య, రమ, రజిత, సువర్ణ, రజిత, సుమలత, దర్గన్న, నెహ్రూ, సీసీలు పాల్గొన్నారు.

# నేడే చెన్నై షాపింగ్ మాల్ గ్రాండ్ ఓపెనింగ్

- ఖమ్మం గుమ్మాన వెలసిన అతిపెద్ద వస్త్ర, అభరణాల షోరూం
- ప్రారంభోత్సవానికి ప్రముఖ సినీ తార కృతి శెట్టి , మంత్రి అజయ్ కుమార్ రాక



ఖమ్మం, సెప్టెంబర్ 01, (మనం న్యూస్) : ఖమ్మం గుమ్మాన అతి పెద్ద వస్త్ర, అభరణాల షోరూం ది చెన్నయ్ షాపింగ్ మాల్ శనివారం ప్రారంభం కానుంది. ఖమ్మం బైపాస్ రోడ్‌లోని కొత్త బస్టాండ్ సమీ పంలో అధునాతన హంగులతో నిర్మించిన ది చెన్నై షాపింగ్ మాల్ అంగరంగ వైభవంగా ప్రారంభోత్సవం కానుంది. ప్రముఖ సినీ తార కృతి శెట్టి, రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ చేతుల మీదుగా 17 వ షోరూం ఆవిష్కృతం కానుంది. విశాలమైన పార్కింగ్, లెక్కకు మించి వెరైటీలు, సరికొత్త డిజైన్లతో మగువల మనసు దోచే పట్టు ఫ్యాన్సీ, కిడ్స్, మెన్స్ వేర్, సరి కొత్త డిజైన్లతో రూపొందించిన జ్యుయలరీ అతి తక్కువ ధరకే ఈ షాపింగ్ మాల్‌లో అందుబాటులో ఉన్నాయి. ఈ కార్యక్రమానికి ది చెన్నై షాపింగ్ మాల్ మేనేజింగ్ డైరెక్టర్ మర్రి వెంకటరెడ్డి, ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ మర్రి శశిధర్ రెడ్డి, ఖమ్మం ఎంపీ నామ నాగేశ్వరరావు, రాజ్యసభ సభ్యులు వద్ది రాజు రవిచంద్ర, బండి పార్థసారథి రెడ్డి, జడ్పీ చైర్మన్ లింగాల కమల్ రాజ్, ఖమ్మం మేయర్ పునుకొల్లు నీరజ పలువురు నగర ప్రముఖులు, తదితరులు హాజరుకానున్నారు. ఖమ్మంలో అంగరంగ వైభవంగా చెన్నై షాపింగ్ మాల్ ప్రారంభోత్సవ వేడుక శనివారం జరుగనున్న నేపథ్యంలో ఈ ప్రారంభ వేడుకకు అందరూ ఆహ్వానితులేనని, ఆదరించండి వస్త్ర, ఆభరణాలు కొనుగోలు చేయండని నిర్వాహ కదారులు కోరారు.

# వజ్రోత్సవ ముగింపు వేడుకలకు వెళ్లే వాహనాలను ప్రారంభించిన కలెక్టర్



ఖమ్మం, సెప్టెంబర్ 01, (మనం న్యూస్) : రాష్ట్ర ప్రభుత్వం హైద్రాబాదులో అత్యంత్య ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న స్వాతంత్ర్య భారత వజ్రోత్సవ ముగింపు వేడుకలకు జిల్లా నుండి వెలుతున్న ప్రజా ప్రతినిధుల వాహనాలను జిల్లా కలెక్టర్ వి.పి.గౌతమ్ జిల్లా పరిషత్ చైర్మన్ లింగాల కమలరాజుతో కలిసి జెండా ఊపి ప్రారంభించారు. శుక్రవారం హైద్రాబాదు నగరంలో నిర్వహిస్తున్న స్వాతంత్ర్య భారత వజ్రోత్సవ ముగింపు వేడుకలకు వెలుతున్న ప్రజాప్రతినిధుల వాహనాలను జిల్లా పరిషత్ ఆవరణలో వారు జెండా ఊపి ప్రారంభించారు.

# భద్రాచలం గిరిజన గురుకుల బాలికకు ఎంబిబిఎస్ సీట్

- డాక్టరమ్మగా గిరి బిడ్డ



భద్రాచలం, సెప్టెంబర్ 01, (మనం న్యూస్): పేదింటి గిరి బిడ్డ డాక్టరమ్మ కాబోతోంది. సాధన చేస్తే సాధించలేనిది ఏదీ లేదు అన్న సూక్తి కి బాలిక నిలువుటద్దం. ఎంబీబీఎస్ సీటు సాధించి భళా అనిపించింది. ఇందుకు సంబంధించిన వివరాలు ఇలా ఉన్నాయి. మహబూబాబాద్ జిల్లా, గూడూరు మండలం, ముచ్చర్ల గ్రామానికి చెందిన కొట్టం వెంకన్న కుమార్తె కొట్టెం కుసుమాంజలి. భద్రాచలం గిరిజన గురుకుల కళాశాలలో ఇంటర్ బైపీసీ కోర్స్ చదివింది. ఇంటర్లో 1000 మార్కులకు గాను 891 మార్కులు సాధించి ఇంటర్లో తన సత్తా చాటింది. డాక్టరు అవ్వాలన్నదే తన ఏకైక లక్ష్యంగా పెట్టుకొని 2023 నీట్ పరీక్షలకు హాజరైంది. ఈ పరీక్షలో 90.19 మార్కులు కైవసం చేసుకుని కాలోజీ నారాయణరావు యూనివర్సిటీ పరిధిలోని చల్మడ ఆనందరావు ఇన్స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్ కరీంనగర్ కాలేజీలో ఎంబిబిఎస్ సీట్ పొందింది. దుమ్ముగూడెం మండలం కొర్సా లక్ష్మి తో పాటు, అనేకమంది భద్రాచలం గిరిజన గురుకులం కు చెందిన ఆడపిల్లలు ఐఐటి, ఎన్ఐటి సీట్లు సాధించి ఇప్పటికే తమ ప్రతిభ చాటగా, తాజాగా భద్రాచలం గిరిజన గురుకులం కళాశాలలో బైపిసి గ్రూపు చదివిన కొట్టెం కుసుమాంజలి ఎంబీబీఎస్ సీటు సాధించడం పట్ల భద్రాచలం ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి ప్రతీక్ జైన్ భద్రాచలం ఐటిడిఏ ఏపీవో జనరల్, ఇన్చార్జ్ ఆర్ సి ఓ శ్రీ డేవిడ్ రాజ్ ఎంతగానో ప్రశంసించారు. భద్రాచలం గిరిజన గురుకుల కళాశాల పాఠశాల ప్రిన్సిపాల్ ఎం దేవదాసు, స్టాఫ్, విద్యార్థినిలు బాలికను అభినందించారు.

# ఎమ్మెల్యే పర్యటన విజయవంతం

- నీరాజనం పలికిన ప్రజలు

అశ్వారావుపేట టౌన్, సెప్టెంబర్ 01(మనం న్యూస్): అశ్వారావుపేటలో భారీ 100 కారుల కాన్వెంట్‌తో మొదలైన ఎమ్మెల్యే ప్రచార యాత్ర శుక్రవారం విజయవతంమైంది. మండలంలోని అచ్చుతాపురం స్టేజి వద్ద నుంచి 100 కార్లతో భారీ ర్యాలీగా బయలుదేరిన అశ్వారావుపేట ఎమ్మెల్యే మేచ్చా నాగేశ్వరరావు అశ్వారావుపేట మండల వ్యాప్తంగా పలు అభివృద్ధి పనులకు ప్రారంభోత్సవాలు చేశారు. నారాయణ పురం గ్రామపంచాయతీ నందు గల సీసీ రోడ్డుని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ జల్లిపల్లి.శ్రీరామమూర్తి, జెడ్పీటీసీ చిన్నంసెట్టీ.వరలక్ష్మి, మండల బిఆర్ఎస్ అధ్యక్షులు,బండి పుల్లారావు, జూపల్లి రమణారావు, మందపాటి మోహన్ రెడ్డి, సంకా. ప్రసాద్, తాడేపల్లి. రవి, చిన్నాంసెట్టీ.వెంకట నరసింహం,కాసాని చంద్ర మోహన్ తదితరులు పాల్గొన్నారు.

# నేడు, రేపు ఓటరు నమోదుకు ప్రత్యేక క్యాంపులు

- జిల్లా కలెక్టర్ డాక్టర్ ప్రియాంక అల



భద్రాద్రి కొత్తగూడెం, సెప్టెంబర్ 01, (మనం ప్రతినిధి): సెప్టెంబర్ 2, 3వ తేదీల్లో ఓటరు నమోదుకు ప్రత్యేక క్యాంపులు నిర్వహిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ డాక్టర్ ప్రియాంక అల తెలిపారు. 1.10.2023 నాటికి 18 ఏండ్లు నిండే యువతీ యువకులు తప్పనిసరిగా ఓటరుగా నమోదు చేసుకోవాలని సూచించారు. సెప్టెంబర్ 2, 3వ తేదీలు శని, ఆదివారాల్లో నిర్వహించనున్న ప్రత్యేక క్యాంపులల్లో ప్రతి ఓటరు తన ఓటును పరిశీలన చేసుకోవాలని చెప్పారు. తప్పులు లేని పారదర్శక ఓటరు జాబితా రూపకల్పనలో బాగంగా నిర్వహిస్తున్న ప్రత్యేక క్యాంపుల్లో ఏమైనా తప్పొప్పులుంటే ఓటరు నిర్ణిత ప్రోఫార్మాలో దరఖాస్తులు చేయాలని చెప్పారు.ప్రత్యేక శిబిరాలు నిర్వహణ రోజుల్లో జిల్లాలోని 1095 పోలింగ్ కేంద్రాలలో బూత్ స్థాయి అధికారులు ఓటరు జాబితాతో అందుబాటులో ఉంటారని తెలిపారు. కొత్తగా ఓటరు నమోదుకు ఫారం-6, సవరణలు, మార్పులు చేర్పులకు ఫారం 8, తొలగింపుకు ఫారం 7 ను ఇవ్వాల్సి ఉంటుందన్నారు. ఫారం 6,7 మరియు 8 ఫారాలు అన్ని పోలింగ్ కేంద్రాలలో బిఎల్ఓల వద్ద అందుబాటులో ఉంటాయని తెలిపారు. ప్రత్యేక ఓటరు నమోదు శిబిరాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఓటరు జాబితాలో తమ పేరు ఉన్నది లేనిది, ఏవేవి తప్పులు ఉన్నాయా అన్నది చెక్ చేసుకోవాలన్నారు. స్థానిక బి ఎల్ ఓ లేదా ఓటర్ హెల్ప్ లైన్ మొబైల్ యాప్ ద్వారా కొత్తగా ఓటరు నమోదుకు ఫారం 6, సవరణలకు సంబంధించి ఫారం -8 ద్వారా దరఖాస్తు చేసుకోవచ్చని తెలిపారు. అదే విధంగా చనిపోయిన ఓటర్ల పేరు తొలగింపుకు 7 వినియోగించాలని సూచించారు. ప్రత్యేక శిబిరాలను ఓటర్లు సద్వినియోగం చేసుకోవాలని, అర్హత గల ప్రతి ఒక్కరూ తమ పేరు ఓటరు జాబితాలో నమోదు చేసుకోవాలని కలెక్టర్ కోరారు. క్యాంపుల నిర్వహణపై రాజకీయ పార్టీల ప్రతినిధులు ఓటర్లకు అవగాహన కల్పించాలని చెప్పారు.

# 10 నుండి 17 వరకు తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట వారోత్సవాలు

- 7 వరకు జరిగే ప్రజా ఆందోళన పోరాటాలలో పాల్గొనండి
- సిపిఎం తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం




ఖమ్మం, సెప్టెంబర్ 1, (మనం న్యూస్): సెప్టెంబర్ 1వ తేదీ నుండి 7వ తేదీ వరకు దేశవ్యాప్తంగా కేంద్ర ప్రభుత్వ విధానాలకు వ్యతిరేకంగా పోరాటాలను నిర్వహించాలని నిర్ణయించామనిసిపిఎం తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం తెలిపారు. స్థానిక సుందరయ్య భవనంలో సిపిఎం రాష్ట్ర కమిటి సభ్యులు యర్రా శ్రీకాంత్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఆయన పాల్గొని ప్రసంగించారు. కేంద్రంలో అధికారంలో వున్న బిజెపి ప్రభుత్వం పేదల నడ్డి విరిచే విధంగా నిత్యావసర వస్తువుల ధరలను పెంచుతోందని ఆయన విమర్శించారు. ధరల నియంత్రణలో కేంద్రం పూర్తిగా విఫలం అవుతుందని అన్నారు. కార్పొరేట్ వ్యాపారవర్గానికి మేలు చేసే పద్ధతిలోనే కేంద్ర ప్రభుత్వ పాలన సాగుతోందని తెలిపారు, పేద, మధ్య తరగతి ప్రజల బాధలను, సమస్యలను, విధానాలను అమలు పరుస్తూనే, మరోవైపు ప్రమాదకర మతోన్మాద రాజకీయాలను ముందుకు తెస్తోందని తెలిపారు. దీనివలన ప్రజల మధ్య వైషమ్యాలు తీవ్రస్థాయిలో పెరుగుతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. రాష్ట్రంలో సైతం ప్రభుత్వం వివిధ వర్గాల ప్రజల సమస్యలను పరిష్కరించడంలో చొరవ చూపడం లేదని విమర్శించారు. సంక్షేమ పథకాల పేర ప్రచార ఆర్భాటాలు తప్పి, ప్రజల దైనందిన, దీర్ఘకాల సమస్యల పరిష్కారానికి అవసరమైన ప్రణాళికలను రాష్ట్ర ప్రభుత్వం తీసుకోవడంలో విఫలమవుతోందని తెలిపారు. 10 నుండి తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట వారోత్సవాలుఈ నెల 10వ తేదీ నుండి 17వ తేదీ వరకు వీరోచిత తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట వారోత్సవాలను తెలంగాణలోని ప్రతి పల్లెలో, పట్టణంలో నిర్వహిస్తున్నామని తెలిపారు. భూమి, భుక్తి, వెట్టి నుండి విముక్తి, ఆత్మ గౌరవ జీవనం వంటి నినాదాలతో జరిగిన చారిత్రిక పోరాటాన్ని రాష్ట్ర ప్రభుత్వం సైతం అధికారికంగా వారోత్సవాల పేరు మీద ప్రజలను వివరించాలని కోరారు. మన ప్రాంత ఘనమైన చరిత్రను నేటి తరానికి అందించాల్సిన బాధ్యత ప్రభుత్వాలపైన ఉందని అన్నారు. సిపిఎం నిర్వహించే తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట వారోత్సవాలలో ప్రజలు విస్తృతంగా పాల్గొని, తమ పూర్వీకుల పోరాట త్యాగాలను స్మరించుకోవాలని, ఆ పోరాట స్ఫూర్తిని అందిపుచ్చుకోవాలని ఆయన కోరారు. నాటి పోరాట స్ఫూర్తిని కొనసాగిస్తూ ప్రజలు ప్రస్తుత ప్రభుత్వాల దోపిడీ విధానాలకు వ్యతిరేకంగా పోరాడాలని అన్నారు. ఈ సమావేశంలో సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు పోతినేని సుదర్శన్రావు, రాష్ట్ర కమిటి సభ్యులు పొన్నం వెంకటేశ్వరరావు, జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు, కార్యదర్శివర్గ సభ్యులు మాచర్ల భారతి, భూక్యా వీరభద్రం, బొంతు రాంబాబు, బండి రమేష్, చింతలచెర్వు కోటేశ్వరరావు పాల్గొన్నారు.

# పర్యావరణ పరిరక్షణకు మట్టి గణపతి విగ్రహాలను ప్రతిష్టించాలి



ఖమ్మం, సెప్టెంబర్ 01, (మనం న్యూస్): పర్యావరణ పరిరక్షణకు మట్టి గణపతి విగ్రహాలను ప్రతిష్టించాలని, ప్రజలందరూ స్వచ్ఛంధంగా మట్టి విగ్రహాలను ప్రతిష్టించే విధంగా ఉత్సవ కమిటీలు ప్రజలను చైతన్యపర్చి ప్రోత్సహించాలని అదనపు కలెక్టర్ డి.మధుసూదన్ నాయక్ అన్నారు. వినాయక చవితి పర్వదినాన్ని పురస్కరించుకొని గణేష్ నవరాత్రి ఉత్సవాలు, నిమజ్జనపు ఏర్పాట్లపై శుక్రవారం నూతన కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లా స్థాయి అధికారులు, పోలీసు అధికారులు, స్థంబ్రాద్రి ఉత్సవ కమిటీ బాధ్యులతో ఏర్పాటు చేసిన సన్నాహక సమావేశంలో గణేష్ నవరాత్రి ఉత్సవాలు, నిమజ్జన ఏర్పాట్లపై ఆయన సమీక్షించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ నవరాత్రి ఉత్సవాలకు మెరుగైన ఏర్పాట్లకై సంబంధిత శాఖల అధికారులు సమన్వయంతో ముందస్తు చర్యలు చేపట్టాలని అదనపు కలెక్టర్ సూచించారు. వినాయకచవితి సందర్భంగా విగ్రహాలను ప్రతిష్టించి, నవరాత్రి ఉత్సవాల అనంతరం నిమజ్జనం చేసేందుకు, మండపాల ఏర్పాటుకు గాను పోలీసు, సౌండ్ స్టిమ్, లైటింగ్, తదితర వసతులకై ఆయా మండపాల, ఉత్సవ కమిటీ బాధ్యులు ముందస్తు గానే అనుమతి పొందాల్సి ఉంటుందని ఆయన అన్నారు. పర్యావరణ పరిరక్షణ, కాలుష్య నియంత్రణకై కేవలం మట్టి విగ్రహాలను ప్రతిష్టించే విధంగా ఉత్సవ కమిటీలు ప్రజలను చైతన్యపర్చి ప్రోత్సహించాలన్నారు. నగరంలోని మున్నేరు. ప్రకాష్నగర్ రెండు ప్రాంతాలలో గణేష్ నిమజ్జనం ఉంటుందని, అందుకనుగుణంగా ఆయా ప్రాంతాలకు విగ్రహాలను నిమజ్జనం కొరకు తరలించేందుకు ట్రాఫిక్ అంతరాయం కలుగకుండా రూట్మ్యాప్ సిద్ధం చేయాలని, పోలీసు అధికారులకు కలెక్టర్ సూచించారు. నిమజ్జన ప్రాంతాలలో పారిశుధ్యం, త్రాగునీరు, లైటింగ్, బారికేడిరగ్, నిమజ్జన ప్లాట్ఫామ్స్ క్రేన్స్ తదితర ఏర్పాట్లను నగరపాలక సంస్థ ద్వారా చేపట్టాలని, నిమజ్జన ప్రదేశాలలో గజ ఈతగాళ్ళను సిద్ధం ఉంచాలని, అగ్ని ప్రమాదాల నివారణకై ముందస్తు చర్యలతో సిద్ధంగా ఉండాలని, మత్స్య, అగ్నిమాపక శాఖ అధికారులను అదనపు కలెక్టర్ సూచించారు. వినాయక విగ్రహాల మండపాల వద్ద అగ్నిప్రమాదాలు సంభవించకుండా తరచుగా తణిఖీ చేపట్టాలని అదేవిధంగా నిమజ్జన ప్రదేశాలలో సరిపడా లైటింగ్ను ఏర్పాటు చేయాలని విద్యుత్ శాఖ అధికారులకు అదనపు కలెక్టర్ సూచించారు. నిమజ్జనం రోజన 24 గంటల పాటు మద్యం షాపులను పూర్తిగా మూసివేయాలని, ఎక్సైజ్ శాఖాధికారులకు అదనపు కలెక్టర్ సూచించారు. నిమజ్జన ప్రాంతాలలో ప్రథమ చికిత్స కేంద్రాల ఏర్పాటు చేసి అంబులెన్సును అందుబాటులో ఉంచాలని వైద్యశాఖాధికారులకు సూచించారు. ఖమ్మం నగరంతో పాటు వైరా, సత్తుపల్లి, మధిర మున్సిపాలిటీ పరిధిలో నిమజ్జన ఏర్పాట్లను ముందుగా నే సిద్ధం చేయాలని మున్సిపల్ కమీషనర్లను ఆయన సూచించారు. సుడా చైర్మన్ బచ్చు విజయ్కుమార్ మాట్లాడుతూ జిల్లా అధికార యంత్రాంగం, ప్రజాప్రతినిధులు, ఉత్సవ కమిటీల సహకారంతో మరింత మెరుగైన వసతులను కల్పించే విధంగా ఏర్పాట్లను చేపడ్తామన్నారు. ప్రజలందరూ మట్టి విగ్రహాలనే ప్రతిష్టించే విధంగా ప్రోత్సహిస్తామని వారు ఈ సందర్భంగా తెలిపారు. విద్యుత్ శాఖ ఎస్.ఈ సురేందర్, జిల్లా రవాణా శాఖ అధికారి కిషన్రావు, నగరపాలక సంస్థ డిప్యూటీ కమీషనర్ మల్లీశ్వరీ, మున్సిపల్ ఇ.ఇ కృష్ణలాల్, ఎక్సైజ్ సూపరింటెండెంట్ నాగేందర్రెడ్డి, డిప్యూటీ డిఎం.అండ్.హెచ్.ఓ డాక్టర్ సైదులు, జిల్లా అగ్నిమాపక శాఖ అధికారి జయప్రకాష్, ఏసిపిలు గణేష్, రామానుజం, డివిజనల్ పంచాయితీ అధికారి పుల్లారావు, ఖమ్మం, కల్లూరు ఆర్.డి.ఓలు గణేష్, అశోకచక్రవర్తి, ఖమ్మం ఆర్బన్, రూరల్ తహశీల్దార్లు స్వామి, రామకృష్ణ, ఉత్సవ కమిటీ సభ్యులు కన్నం ప్రసన్న కృష్ణ, వినోద్ లాహోటి, దండా జ్యోతి రెడ్డి, డి.జయ్కిరణ్, దిలీప్ కుమార్, అల్లిక అంజయ్య తదితరులు సమావేశంలో పాల్గొన్నారు.

# నేషనల్ హెల్త్ మిషన్ ఉద్యోగులను పర్మినెంట్ చేయాలి

- ఏఐటీయూసీ రాష్ట్ర కార్యదర్శి నరాటి ప్రసాద్
- రెండో రోజుకు చేరిన సమ్మె



భద్రాద్రి కొత్తగూడెం, సెప్టెంబర్ 01, (మనం ప్రతినిధి) : నేషనల్ హెల్త్ మిషన్ స్కీములో పనిచేస్తున్న కాంట్రాక్టు, ఔట్సోర్సింగ్ ఉద్యోగులందరినీ బేషరతుగా రెగ్యులర్ చేయాలని ఏఐటీయూసీ రాష్ట్ర కార్యదర్శి నరాటి ప్రసాద్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శుక్రవారం ఏఐటీయూసీ ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్ కార్యాలయం ధర్నా చౌకులో ఏర్పాటు చేసిన నిరసన శిబిరంలో అయన మాట్లాడారు. ఎన్నికల సమయంలో కేసీఆర్ కాంట్రాక్టు, ఔట్సోర్సింగ్ కార్మికులందరినీ రెగ్యులర్ చేస్తానని చెప్పి, నేటికీ దశబ్ద కాలం పూర్తవుతున్న ఒక్క ఉద్యోగుని కూడా పెర్మనెంట్ చేయలేదని అన్నారు, రాష్ట్రంలో సుమారుగా 16,000 మంది ఉద్యోగులు గత 23 సంవత్సరాలు నుండి పనిచేస్తూ చాలీచాలని వేతనాలు తీసుకుంటూ పేద బడుగు బలహీన వర్గాలకు వైద్యం అందించడంలో వారి ప్రాణాలను కాపాడడంలో అత్యంత కీలక పాత్ర పోషిస్తున్నారని అన్నారు.ఇప్పటికైనారాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల్లో చెప్పినట్టు నేషనల్ హెల్త్ మిషన్ పథకంలో పని చేస్తున్న ఉద్యోగులందర్నీ ఎలాంటి షరతులు లేకుండా రెగ్యులర్ చేయాలని, అప్పటివరకు సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని హెల్త్ ఇన్సూరెన్స్ పదిలక్షలు కల్పించాలని, దురదుష్టవత్తు మరణించిన వారికి కుటుంబంలో ఒకరికి ప్రభుత్వ ఉద్యోగం ఇవ్వాలని, ఈఎస్ఐ, పి.ఎఫ్ సౌకర్యం కల్పించాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో ఉద్యమాన్ని మరింత ఉధృ0తం చేస్తామని హెచ్చరించారు, .ఈ కార్యక్రమంలో నేషనల్ హెల్త్ స్కీము కాంట్రాక్టు, ఔట్ సోర్సింగ్ ఎంప్లాయిస్ యూనియన్ (ఏఐటీ యూసీ) జిల్లా ప్రధాన బుడిపెల్లి మధుకర్, సాధాలక్ష్మి,రాణి, గంగుభాయ్, లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## ఎయిడ్స్‌పై అవగాహన

మధిర, సెప్టెంబర్ 01 (మనం న్యూస్): తెలంగాణ వైద్య ఆరోగ్య శాఖ ద్వారా తెలంగాణ ఎయిడ్స్ కంట్రోల్ సొసైటీ ఆధ్వర్యంలో ఖమ్మం జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారిణి డా. మాలతీ జిల్లా అదనపు వైద్య ఆరోగ్యశాఖ అధికారిణి జిల్లా ఎయిడ్స్ లెప్రసీ కంట్రోల్ ప్రోగ్రాం అధికారిణి డా. ప్రవీణ ఆదేశాలు మేరకు సంపూర్ణ సురక్ష హెచ్ఐవి /ఎయిడ్స్ అవగాహన కార్యక్రమాలు హై రిస్క్ గ్రూపు ప్రాంతాల్లో చేపట్టే విధంగా శుక్రవారం పీహెచ్ సి దెందుకూరు వైద్యులు డాక్టర్ పృథ్వి రాజ్ నాయక్ ఆధ్వర్యంలో పీహెచ్ సి. ఎయిడ్స్ లెప్రసీ నోడల్ అధికారి లంకా కొండయ్య బృందం ఆధ్వర్యంలో దెందుకూరు రోడ్డులో ఉన్నవైకుంతం కోల్ స్టోరేజ్‌లో పని చేస్తున్న శ్రీ కాకుళం కూలీ సహోదరులకు సంపూర్ణముగా హెచ్ఐవి /ఎయిడ్స్ దాని ప్రభావం వ్యాది లక్షణాలు నివారణ మార్గాలు గురించి వివరించి ఎయిడ్స్ చిత్రపటాల ద్వారా అవగాహన పరిచి ప్రతి యువత హెచ్ఐవి /ఎయిడ్స్‌పై అవగాహన కల్గి ఉండాలి అని స్వచ్ఛందంగా రక్త పరీక్షలు చేసుకొనుటకు బిడియ పడకుండా ముందుకు రావాలి అని సూచించారు. ఈ కార్యక్రమం వైకుంతం కోల్ స్టోరేజ్ యజమాన్యం, సూపర్ వైజర్, సిబ్బంది , అక్కడ పని చేసే కూలీలు వివిధ గ్రామాలు నుండి వచ్చిన రైతు సోదర్లు పాల్గొన్నారు.అనంతరం కొండయ్య చిరు వ్యాదులకు చికిత్స చేసి తగిన మందులు అందజేశారు.

# అగ్నివీర్ రిక్రూట్‌మెంట్ ప్రక్రియను పరిశీలించిన కలెక్టర్



ఖమ్మం, సెప్టెంబర్ 01, (మనం న్యూస్) : జిల్లాలో ఆరు రోజుల పాటు నిర్వహించే అగ్నివీర్ రిక్రూట్మెంట్లో భాగంగా హాజరైన అభ్యర్థులకు నిర్వహించే ప్రక్రియను జిల్లా కలెక్టర్ వి.పి. గౌతమ్ శుక్రవారం తెల్లవారుజామున సందర్శించి ఏర్పాట్లను, అభ్యర్థుల ఫిట్నెస్ పరీక్షల నిర్వహణ సరళిని పరిశీలించారు. అభ్యర్థులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా పటిష్ట చర్యలు చేపట్టినట్లు ఈ సందర్భంగా కలెక్టర్ అన్నారు. కలెక్టర్ వెంట ఆర్మీ కల్నల్ కిట్స్ కె దాస్, జిల్లా క్రీడాభివృద్ధి అధికారి సునీల్ రెడ్డి అర్బన్ తహశీల్దారు స్వామి ఉన్నారు.

# డాక్టర్ క్రాంతి కుమార్‌కి అరుదైన గౌరవం


- అమెరికాలో జరిగే సెమినార్‌కి ప్రత్యేక ఆహ్వానం



భద్రాచలం సెప్టెంబర్ 01, (మనం న్యూస్): భద్రాచలం పట్టణ వాస్త వ్యులైన డాక్టర్ క్రాంతి కుమార్‌కి అరు దైన గౌరవం దక్కింది. అక్టోబర్ నెలలో అమెరికాలో జరిగే కడియక్ సెమి నార్‌కి ప్రత్యేక ఆహ్వానం అందింది. భద్రాచలం వాస్తువులైన గేదెల శివ శంకర్ ప్రభావతి కుమారుడైన డాక్టర్ క్రాంతి కుమార్ కేరళ రాష్ట్రంలోని అమృత మెడికల్ కాలేజీలో కార్డియాక్ ద్వితీయ సంవత్సరం చదువుతున్నారు. ఈ నేపథ్యంలో గుండెకి సంబంధించిన అనేక అంశాలపై వివిధ ప్రాంతాలలో వివిధ మెడికల్ క్యాంపస్‌లో జరిగే సెమినార్ క్యాంపియన్‌లో పాల్గొంటున్న సందర్భంలో అక్టోబర్ నెల చివర్లో అమెరికాలోని కాలిఫో ర్నియాలో జరిగే సెమినార్కి ప్రత్యేక ఆహ్వానాని అందుకున్నారు. అరుదైన గౌరవాన్ని దక్కించుకున్న డాక్టర్ క్రాంతి కుమా ర్‌ని పట్టణ ప్రముఖులు తోటి వైద్యులు అభినంది స్తున్నారు. గతంలో డాక్టర్ క్రాంతి కుమార్ ఆధ ర్యంలో భద్రాచలం ఏజెన్సీ ప్రజలకు అనేక సందర్భాలలో ఉచిత మిడిల్ క్యాంపులు ఏర్పాటు చేసి పేదలకు వైద్యం అందించిన విషయం తెలిసిందే అంచెలు అంచెలుగా ఎదుగుతున్న క్రాంతి కుమార్ మరెన్నో విజయాలను అందిపుచ్చుకోవాలని భద్రాచలంవాస్తవ్యులు కోరుతున్నారు.

# డిడి కట్టేది గోరంత.. ఎత్తుకేల్లేది కొండంత

- డి.డి మాటున మట్టి మాఫియా



బూర్గంపహాడ్, సెప్టెంబర్ 01, (మనం న్యూస్): భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బూర్గంపహాడ్ మడల పరిధిలో మొరంపల్లి బంజర గ్రామ పంచాయతీ లో సీతారామ ప్రాజెక్టు కాలువ నుండి డిడిల పేరుతో అక్రమార్కులు కొత్త దందాకి తెర తీశారు. సీతారామ ప్రాజెక్ట్ మట్టికి కొంత క్వాంటిటీ డి. డి కట్టీ కొండలా ఉన్నా మట్టి గుట్టలు కరిగించేలా జెసిబిలు పెట్టి పదుల సంఖ్యలో లారీలతో, తోలకాలచేస్తున్నారు. దీనికి మండలంలో టేకుల చెరువు నకిరిపేట అడ్డగా మారింది...టైం అయిపోయిన డిడిలే చూపిస్తూ తమ ఇష్టం, అడ్డుకునే అధికారులు కానీ వ్యక్తులు గాని ఎవరూ లేరంటూ ప్రభుత్వానికి అధికారులకు అక్రమార్కులు సవాల్ విసరుతున్నారు. ఇంతలా అక్రమ మట్టి తోలకాలు జరుగుతున్నా సంబంధిత అధికారులు పట్టించుకోవడం లేదు. మా వెనుక అధికారులు ఉన్నారు, మమ్మల్ని ఎవరు ఏమి చేయలేరు అని మట్టి అక్రమార్కులు బాహాటంగా మాట్లాడుతున్నారని ప్రజలు చర్చించుకుంటున్నారు. ఇకనైనా సంబంధిత అధికారులు చొరవ తీసుకొని ఇలాంటి మట్టి అక్రమార్కులపై చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.



# జమిలి ఎన్నికల దిశగా కేంద్రం అడుగులు

న్యూఢిల్లీ, సెప్టెంబర్ 1: జమిలి ఎన్నికలకు అడుగులు పడుతున్నా యి. ఒకే దేశం.. ఒకే ఎన్నిక అంటూ ఎన్నో ఏళ్లుగా బీజేపీ ఈ నినాదం వినిపిస్తోంది. జమిలీ ఎన్నికల నిర్వహణపై కసరత్తులు చేస్తోంది. సాధ్యా సాధ్యాలపై చాలా చర్చలు జరిపిన తరవాత చివరకు ఓ కీలక నిర్ణయం తీసుకుంది. మాజీ రాష్ట్రపతి రామ్‌నాథ్ కోవింద్ నేతృత్వంలో ప్రత్యేకం గా ఓ ప్యానెల్‌ని ఏర్పాటు చేసింది. సెప్టెంబర్ 18 నుంచి 22 వరకూ ఐదు రోజుల పాటు పార్లమెంట్ ప్రత్యేక సమావేశాలకు పిలుపునిచ్చిన కేంద్రం.. జమిలి ఎన్నికలపై చర్చించేందుకు సిద్ధమవుతోంది. కోవింద్ నేతృత్వంలోని ఈ కమిటీలో రిటైర్డ్ జడ్జ్‌లు, మాజీ కేబినెట్ సెక్రటరీ, సుప్రీంకోర్టు మాజీ న్యాయమూర్తితో పాటు రిటైర్డ్ ఎలక్షన్ కమిషనర్, నిపుణులు ఉంటారు. ఈ ప్రత్యేక పార్లమెంట్ సమావేశాల్లో బిల్లును ప్రవేశపెట్టే అవకాశాలున్నాయి. దీంతో పాటు మహిళా రిజర్వేషన్ బిల్, యునిఫామ్ సివిల్ కోడ్ బిల్‌నీ ప్రవేశపెట్టనున్నట్టు సమాచారం. అయి తే.. అధికారికంగా ఇప్పటి వరకూ ఎలాంటి ప్రకటన రాలేదు. ఇప్పటి వరకూ అసెంబ్లీ ఎన్నికలు, లోక్‌సభ ఎన్నికలు వేర్వేరుగా జరుగుతున్నా యి. సాధారణంగా రాష్ట్రాల్లో ప్రతి ఐదేళ్లకోసారి ఎన్నికలు జరుగుతాయి. ఒకవేళ ఈ ఒకే దేశం, ఒకే ఎన్నిక బిల్ పాస్ అయితే.. రాష్ట్రాలకు, లోక్ సభ నియోజకవర్గాలకు ఒకేసారి ఎన్నికలు జరుగుతాయి. ఈ బిల్ పాస్ అవ్వాలంటే కచ్చితంగా రాజ్యాంగ సవరణ తప్పనిసరి. లోక్‌సభ సభ్యు ల్లో 67శాతం మంది, రాజ్యసభ సభ్యుల్లో 67 శాతం మందితో పాటు రాష్ట్రాల అసెంబ్లీలో 50శాతం మంది సభ్యులు ఆమోదం తెలపాల్సి ఉంటుంది. ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ నేతృత్వంలోని కేంద్ర ప్రభు త్వం లోక్‌సభ, శాసన సభల ఎన్నికలను ఒకేసారి నిర్వహించడం కోసం ప్రయత్నాలు ప్రారంభించింది. ఈ విధానం ఆచరణ సాధ్యమేనా? దీనిని అమలు చేయడానికి తీసుకోవలసిన చర్యలేమిటి? వంటి అంశా లను అధ్యయనం చేసేందుకు మాజీ రాష్ట్రపతి రామ్‌నాథ్ కోవింద్ నేతృత్వంలో ఓ కమిటీని ఏర్పాటు చేసింది. ఈ కమిటీ దేశంలోని రాజకీయ పార్టీలతోనూ, రాష్ట్రాలతోనూ విస్తృత స్థాయిలో చర్చలు జరుపుతుంది. అయితే లోక్ సభ ఎన్నికలకు కొన్ని నెలల ముందు, వెనుకగా 13 రాష్ట్రాల శాసన సభల ఎన్నికలు జరగవలసి ఉంటుంది. కేంద్రం తీరుతో ఈ రాష్ట్రాల ఎన్నికలపై ప్రభావం పడుతుంది. 'ఒక దేశం ఒకేసారి ఎన్ని కలు' కోసం చట్టాన్ని తీసుకురావాలంటే శాసన పరిశీలన సంఘం ద్వా రా సిఫారసులను పొందవలసి ఉంటుంది. కానీ దీని కోసం ప్రత్యేకంగా ఓ కమిటీని ఏర్పాటు చేయడంతో కేంద్ర ప్రభుత్వం ఎంత పట్టుదలగా ఉందో అర్థమవుతోంది. ఈ నెల 18 నుంచి 22 వరకు జరిగే పార్లమెం టు ప్రత్యేక సమావేశాల్లో ఈ బిల్లును ప్రవేశపెట్టే అవకాశం లేదని కొందరు చెప్తున్నారు. ఇప్పటికే దీనిని ప్రతిపక్షాలు వ్యతిరేకిస్తుండ టంతో ఈ బిల్లు ఆమోదం పొందుతుందా అన్నది కూడా చూడాలి. లోక్ సభ ఎన్నికలు షెడ్యూలు ప్రకారం జరుగుతాయని అనుకుంటే, ఆంధ్ర ప్రదేశ్, అరుణాచల్ ప్రదేశ్, ఒడిశా, సిక్కిం శాసనసభల ఎన్నిక లు లోక్ సభ ఎన్నికలతోపాటే జరగవలసి ఉంది. కానీ ఛత్తీస్‌గఢ్, మధ్య ప్రదేశ్, మిజోరాం, తెలంగాణ, రాజస్థాన్ శాసన సభల ఎన్నికలు లోక్ సభ ఎన్నికల కన్నా ఐదు నెలల ముందుగానే జరగవలసి ఉంది. మరోవైపు హర్యానా, జార్ఖండ్, మహారాష్ట్ర, ఢిల్లీ శాసన సభల ఎన్నికలు లోక్ సభ ఎన్నికల అనంతరం 5 నుంచి 7 నెలల్లోగా జరగవలసి ఉంది. ఈ రాష్ట్రాలన్నిటితోనూ సంప్రదించి, లోక్ సభ ఎన్నికలతోపాటు శాసన సభల ఎన్నికల నిర్వహణకు ఒప్పించడం సాధ్యం కావచ్చు. కానీ మిగిలిన 15 రాష్ట్రాల పరిస్థితి వేరుగా కనిపిస్తోంది. వీటిలో కొన్ని రాష్ట్రాల శాసన సభల పదవీ కాలం ఒక ఏడాది నుంచి నాలుగేళ్ల వరకు ఉంది. ఉదాహరణకు, కర్ణాటక, హిమాచల్ ప్రదేశ్, గుజరాత్ రాష్ట్రాల్లో ఈ ఏడాదిలోనే ఎన్నికలు జరిగాయి. ఉత్తర ప్రదేశ్, ఉత్తరాఖండ్, అస్సాం రాష్ట్రాల్లో 2022లో ఎన్నికలు జరిగాయి. ఈ 15 రాష్ట్రాల్లో ఒకే పార్టీ ప్రభుత్వాలు లేవు. కొన్నిటిలో బీజేపీ, మరికొన్నిటిలో కాంగ్రెస్, ఇతర పార్టీలు, కూటములు అధికారంలో ఉన్నాయి. ఈ పార్టీలు ఇప్ప టికే వ్యతిరేకిస్తున్నాయి కాబట్టి అధికారాన్ని ముందుగానే వదులుకోవ డానికి ఇష్టపడే అవకాశం లేదు. 'ఒక దేశంఒకేసారి ఎన్నికలు' బిల్లు ఆ మోదం పొందాలంటే రాజ్యాంగ సవరణ తప్పనిసరి. దీనికి సంబంధి చిన బిల్లుకు పార్లమెంటులోని ఉభయ సభల్లోనూ మూడింట రెండొం తుల మంది ఎంపీల మద్దతు తప్పనిసరి. అంతేకాకుండా దేశంలోని 50 శాతం రాష్ట్రాలు దీనిని ఆమోదించాలి. కేసారి ఎన్నికలు నిర్వహించడం వల్ల ఖర్చు భారీగా తగ్గుతుందని కేంద్రం చెబుతోంది. అంతే కాకుండా ఎన్నికలను పారదర్శకంగా నిర్వహించేందుకు వీలవుతుందని వివరి స్తోంది. ఇదే సమయంలో యునిఫామ్ సివిల్ కోడ్ బిల్‌నీ ప్రవేశపెట్టా లని భావిస్తోంది మోదీ సర్కార్. ఎన్నికలకు ముందే ఈ హామీని నెరవేర్చుకోవా లని గట్టిగానే ప్రయత్నిస్తోంది. అయితే...దీనిపై ఇప్పటికే విపక్షాలు మండి పడుతున్నాయి. కాంగ్రెస్ ఎంపీ శశి థరూర్ జఅఅ బిల్‌పై స్పందించారు. కేంద్రం డ్రాఫ్ట్ బిల్ తీసుకొస్తోందని,ఈ బిల్‌పై పూర్తి స్థాయిలో చర్చ జరగాల్సిన అవసరముందని తేల్చి చెప్పారు. అందులో ఎలాంటి నిబంధనలున్నాయో ఎవరికీ తెలియదని, ఏ వర్గం వాళ్లు ఈ కోడ్ వల్ల నష్టపోతారన్నది చూడాల్సి ఉందని అన్నారు. ఇక మహిళా రిజర్వేషన్ బిల్ 90వ దశకం నుంచి పెండింగ్‌లో ఉంది. పార్ల మెంట్‌లో చాలా సందర్భాల్లో ఈ బిల్ ప్రవేశపెట్టినా...పాస్ అవ్వలేదు. అయితే...ఈ మధ్య మళ్లీ దీనిపై చర్చ మొదలైంది. ఎమ్మెల్సీ కవిత ఈ డిమాండ్‌తో ఢిల్లీలో ధర్నా కూడా చేపట్టారు. మొత్తంగా రామ్‌నాథ్ కోవింద్ కమిటీ ఇచ్చే నివేదిక జమిలి ఎన్నికలకు కీలకం కానుంది.

### మొదట్లో జమిలీ ఎన్నికలే..

1967 వరకు భారతదేశంలో ఏకకాలంలో ఎన్నికలు నిర్వహించడం ఆనవాయితీగా ఉండేది. నాలుగు సార్వత్రిక ఎన్నికలు ఈ విధంగానే జరిగాయి. 1968-69లో కొన్ని రాష్ట్రాల అసెంబ్లీలు ముందస్తుగా రద్దు చేయబడిన తర్వాత ఈ పద్ధతి ఆగిపోయింది. లోక్సభ కూడా మొదటిసారిగా 1971లో షెడ్యూల్ కంటే ఒక సంవత్సరం ముందుగా రద్దు చేయబడింది. ఆ తర్వాత మధ్యంతర ఎన్నికలు నిర్వహించారు.

## మోదీతో నడ్డా, షా కీలక భేటీ..

- గంటన్నరపాటు చర్చ..



న్యూఢిల్లీ, సెప్టెంబర్ 1: ప్రధాని నరేంద్ర మోదీ నివాసంలో కీలక భేటీ ముగిసింది. మోదీ నివాసంలో ప్రధానితో బీజేపీ జాతీయ అధ్యక్షుడు జేపీ నడ్డా, కేంద్ర హోంమంత్రి అమిత్ షా గంటన్నరపాటు భేటీ అయ్యారు. ఈ సందర్భంగా పార్లమెంట్ ప్రత్యేక సమావేశాల్లో తీసుకురావాల్సిన బిల్లుపై చర్చించినట్టు తెలుస్తోంది. అయితే, కేంద్రం ఈనెల 18 నుంచి 22వ తేదీ వరకు పార్లమెంట్ ప్రత్యేక సమావేశాలు నిర్వహించనుంది. కాగా, ప్రత్యేక సమావేశాల్లో జమిలి ఎన్నికలకు సంబంధించిన బిల్లును ప్రవేశపెట్టనున్నట్టు బీజేపీ నేతలు చెబుతున్నారు. ఈ నేపథ్యంలో జమిలి ఎన్నికల అంశంపై ప్రతిపక్షాలు ఆందోళన వ్యక్తం చేస్తున్న నేపథ్యంలో కేంద్ర మంత్రి ప్రహ్లాద్ జోషి స్పందించారు. ప్రస్తుతం కమిటీ మాత్రమే ఏర్పాటు చేశామని తెలిపారు. కమిటీ అందించిన రిపోర్టుపై చర్చలు ఉంటాయి. పార్లమెంట్ పరిపక్వమైనది, ఆందోళన పడవద్దు అని చెప్పారు. పార్లమెంట్ ప్రత్యేక సెషన్ ఎజండాపై కూడా 3-4 రోజుల్లో తెలుపుతామని ఆయన చెప్పారు. భారత్ ప్రజాస్వామ్యానికి తల్లివంటిది అని ఆయన వ్యాఖ్యానించారు.

## భారత్ చరిత్ర సృష్టించింది

- చంద్రుడిని చేరుకున్నాం, త్వరలోనే సూర్యుడి దగ్గరికి చేరుకుంటాం..
- కేంద్ర హోం మంత్రి అమిత్ షా




న్యూఢిల్లీ, సెప్టెంబర్ 1: భారత్ తొలి సోలార్ మిషన్ ఆదిత్య-ఎల్ 1 ప్రారంభానికి కౌంట్డౌన్లు ప్రారంభమవు తున్న వేళ.. కేంద్ర హోం మంత్రి అమిత్ షా శుక్రవారం మాట్లాడుతూ.. మనం చంద్రుడిని చేరుకున్నామని, త్వరలో సూర్యుని దగ్గరికి చేరుకుంటామని చెప్పారు. చంద్రుడి దక్షిణ ధ్రువ ప్రాంతంలో చంద్రయాన్-3 మిషన్లో భాగంగా ల్యాండర్ విజయవంతంగా ల్యాండింగ్ చేసి భారత్ చరిత్ర సృష్టించింది. చంద్ర మిషన్ చంద్రయాన్-3 సక్సెస్ తర్వాత అదే ఉత్సాహంతో ఇస్రో తొలి సౌర మిషన్ ఆదిత్య-ఎల్1 ప్రయోగం కోసం సిద్ధమైంది. 'మేం 75 ఏళ్లలో ఎన్నో విజయాలు సాధించాం. చంద్రుడిని చేరుకున్నాం, త్వరలోనే సూర్యుడి దగ్గరికి చేరుకుంటాం. అయితే ఇది సరిపోదు' అని అమిత్ షా 'మేరీ మాటీ మేరా దేశ్' కార్యక్రమంలో అన్నారు. ఆయన ఇంకా శాస్త్రవేత్తలను కొనియాడుతూ చంద్రయాన్-3 చంద్రుని దక్షిణ ధ్రువానికి చేరుకుందని చెప్పారు. చంద్రయాన్-3 చంద్రుని దక్షిణ ధృవానికి చేరుకుంది. అనేక రహస్యాలు ఇప్పుడు బట్టబయలు కానున్నాయని శాస్త్రవేత్తలు చెబుతున్నారు. ప్రతి వ్యక్తిని దేశ అభివృద్ధికి, దాని భవిష్యత్తుకు అనుసంధానించడం నాయకత్వం ఎదుర్కోవాల్సిన సవాలు అని ఆయన చెప్పారు.



## పెళ్లికి గుర్తింపు లేకున్నా ఆస్తికి హక్కుదారులే

- పుట్టిన పిల్లలకు చట్టబద్దత ఉంటుంది: సుప్రీం

న్యూఢిల్లీ, సెప్టెంబర్ 1 : గుర్తింపు లేని పెళ్లి చేసుకున్న ప్పటికీ వారికి పుట్టిన పిల్లలకు.. తల్లితండ్రుల ఆస్తిలో వాటా ఇవ్వాల్సి ఉంటుందని సుప్రీంకోర్టు తెలిపింది. వివాహేతర సంబంధంతో జన్మించిన సంతానానికి హిందూ చట్టాల ప్రకారం.. తల్లిదండ్రుల పూర్వీకుల ఆస్తిలో వాటా ఉంటుందా లేదా అనే అంశంపై దాఖలైన పిటిష్ప సుప్రీంకోర్టు శుక్రవారం కీలక తీర్పు వెలువరించింది. చెల్లుబాటు కాని.. లేదా రద్దు చేయదగ్గ వివాహాల ద్వారా పుట్టిన పిల్లలు చట్టబద్ధమైన వారసులేనని కోర్టు తెలిపింది. అందువల్ల హిందూ వారసత్వ చట్టం కింద హిందూ అవిభాజ్య కుటుంబంలో తల్లిదండ్రులకు వచ్చే పూర్వీకుల ఆస్తిలో ఈ పిల్లలు కూడా వాటా పొందేందు కు హక్కు ఉంటుందని స్పష్టం చేసింది. 2011 నుంచి పెండిం గ్లో ఉన్న ఈ అభ్యర్థనపై ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ డి.వై.చంద్రచూడ్ నేతృత్వంలోని ధర్మాసనం ఇటీవల విచారణ జరిపింది. చెల్లుబాటు కాని.. లేదా రద్దు చేయదగ్గ వివాహాల నుంచి పుట్టిన పిల్లలకు తల్లిదండ్రుల ఆస్తిలో హక్కు ఉంటుం దని నిబంధనలు స్పష్టంగా చెబుతున్నాయని ధర్మాసనం తెలిపింది. అయితే అలాంటి సంతతికి తల్లిదండ్రుల పూర్వీకుల ఆస్తిలో వాటా ఉండదంటూ గతంలో సుప్రీంకోర్టు వ్యక్తం చేసిన అభిప్రాయాలతో.. ఇప్పటి సీజేఐ ధర్మాసనం విభేదిం చింది. చెల్లుబాటు కాని.. లేదా రద్దు చేయదగ్గ వివాహాల ద్వారా పుట్టిన సంతానానికి.. తల్లిదండ్రులకు వారి పూర్వీకుల ద్వారా వచ్చిన వారసత్వ ఆస్తిలో వాటా పొందే హక్కు ఉంటుందని వెల్లడించింది.

# ఇండియా కూటమి దెబ్బకు ఎన్‌డిఎ ఔట్

- ముంబయిలో ఇండియా కూటమి కీలక నిర్ణయాలు..!
- ఉమ్మడి పోరాటానికి కూటమి నేతల సై
- ఉమ్మడిగా అభ్యర్థుల ఎంపికకు అన్ని పక్షాల అంగీకారం
- 13మంది సీనియర్ నేతలతో సమన్వయ కమిటీ ఏర్పాటు
- బలమైన మా కూటమిని ఢీకొనడం మోడీ తరం కాదు
- రాహుల్ గాంధీ




ముంబై, సెప్టెంబర్ 1 : ప్రతిపక్ష ఇండియా కూటమిని ఢీకొనడం ఎన్‌డిఎకు సాధ్యం కాదని కూటమి నేతలు ప్రకటించారు. జుడేగా భారత్, జీతేగా ఇండియా నినాదంతో ప్రచార కార్యక్రమాలను నిర్వహించాలని ఇండియా కూటమి నిర్ణయించింది. భాగస్వామ్య పార్టీల కమ్యూనికేషన్స్, మీడియా స్ట్రాటజీలను సమన్వయం చేసుకోవాలని, ఈ ప్రచార కార్యక్ర మాలను స్థానిక భాషల్లో నిర్వహించాలని నిర్ణయించింది. దేశవ్యాప్తంగా బహిరంగ సభలను నిర్వహించాలని నిర్ణయించింది. ఈమేరకు ముంబై సమావేశాల్లో కీలక నిర్ణయాలు తీసుకుంది. 13 మంది సభ్యులతో కేంద్ర సమన్వయ కమిటీని ఏర్పాటు చేసింది. రానున్న లోక్ సభ ఎన్నికల్లో ఉమ్మడిగా పోటీ చేయాలని, భాగస్వామ్య పార్టీల మధ్య సీట్ల పంపకాలపై చర్చలను తక్షణమే ప్రారంభించాలని నిర్ణయించింది. ఇండియా కూటమి సమన్వయ కమిటీని శుక్రవారం ప్రకటించింది. కాంగ్రెస్ ప్రధాన కార్యద ర్శి కేసీ వేణుగోపాల్, ఎన్‌సీపీ చీఫ్ శరద్ పవార్, తమిళనాడు ముఖ్యమం త్రి, డీఎంకే చీఫ్ ఎంకే స్టాలిన్, శివసేనయూబీటీ నేత సంజయ్ రౌత్, ఆర్జేడీ నేత, బిహార్ ఉప ముఖ్యమంత్రి తేజస్వి యాదవ్, టీఎంసీ ప్రధాన కార్యదర్శి అభిషేక్ బెనర్జీ, ఆప్ ఎంపీ రాఘవ్ చద్దా, సమాజ్‌వాదీ పార్టీ నేత జావేద్ ఖాన్, జేడీయూ నేత లలన్ సింగ్, జార్ఖండ్ ముఖ్యమంత్రి హేమంత్ సోరేన్, సీపీఐ నేత డీ రాజా, నేషనల్ కాన్ఫరెన్స్ నేత ఒమర్ అబ్దుల్లా, పీడీపీ చీఫ్ మెహబూబా ముఫ్తీ ఈ కమిటీలో సభ్యులుగా నియ మితులయ్యారు. ఈ కమిటీకి కన్వీనర్‌ను ప్రకటించలేదు. రానున్న లోక్ సభ ఎన్నికల్లో సాధ్యమైనంత వరకు ఉమ్మడిగా పోటీ చేయాలని ఈ సమావేశాల్లో తీర్మానించారు. సీట్ల పంపకాలను ఇచ్చి, పుచ్చుకునే పద్ధతి లో సాధ్యమైనంత త్వరగా, ఈ నెలాఖరుకల్లా పూర్తి చేయాలని ఈ తీర్మా నంలో పేర్కొన్నారు. అక్టోబరు 2నాటికి మేనిఫెస్టోను సిద్ధం చేయాలని టీఎంసీ చీఫ్ మమత బెనర్జీ ఈ సమావేశంలో కోరారు. అయితే ఈ కూటమి లోగో, అధికార ప్రతినిధుల నియామకాలు జరగవలసి ఉంది. ఇండియా కూటమి పక్షాల మొదటి సమావేశం పాట్నాలో, రెండో సమావేశం బెంగళూరులోనూ జరిగిన సంగతి తెలిసిందే. ఇకపై కూటమి తీసుకునే నిర్ణయాలతో పాటు అనుసరించాల్సిన వ్యూహాలను ఈ కమిటీ యే ఖరారు చేస్తుంది. ప్రచార వ్యూహాలు, జాతీయ స్థాయి అజెండాలనూ త్వరలోనే ప్రకటించనున్నారు. అయితే.. కన్వీనర్ పేరుని మాత్రం ఇంకా ప్రకటించలేదు. నిజానికి కన్వీనర్ పేరుతో పాటు లోగో కూడా లాంఛ్ చేస్తారని అంతా భావించారు. మీటింగ్ ప్లాన్‌లోనూ ఈ అంశాలున్నాయి. కానీ...చివరి నిముషంలో ప్లాన్ మారిపోయినట్టు సమాచారం. సీనియర్ నేతల సూచనలు, సలహాల వల్ల అప్పటికప్పుడు ప్రణాళికలు మార్చినట్టు తెలుస్తోంది. 14 మంది సభ్యులతో కూడిన కమిటీని ఏర్పాటు చేసినట్టు ఉద్ధవ్ థాక్రే శివసేన నేత సంజయ్ రౌత్ వెల్లడించారు. ఇక ఈ భేటీలో మూడు కీలక తీర్మానాలు చేసింది కూటమి. లోక్‌సభ ఎన్నికల్లో కలిసి పోటీ చేసేందుకు అన్ని పార్టీలు అంగీకారం తెలిపినట్టు కూటమిలోని కీల క నేతలు ప్రకటించారు. ఈ నెల మూడో వారం నుంచి ర్యాలీలు చేయాల ని నిర్ణయించారు. ప్రజాసమస్యలపై పోరాడడమే తమ ఉద్దేశమని కాంగ్రె స్ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే వెల్లడించారు. సీట్‌ల షేరింగ్‌పై త్వరలోనే నిర్ణయం తీసుకుంటామని తెలిపారు. ఇచ్చిపుచ్చుకునే ధోరణిలోనే సీట్ల సర్దుబాటు జరుగుతుందని స్పష్టం చేశారు. 'లోక్‌సభ ఎన్నికల్లో కలిసి పోటీ చేయాలని తీర్మానించాం. ఈ నెల మూడో వారం నుంచి ర్యాలీలు చేపట్టనున్నాం. సీట్‌ల షేరింగ్‌పై త్వరలోనే నిర్ణయం తీసుకుంటాం. ఈ విషయంలో ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా జాగ్రత్తపడాలని నిర్ణయించుకున్నాం. ప్రజాసమస్యలపై పోరాటం చేయడమే మా లక్ష్యం. జుడేగా భారత్, జీతేగా ఇండియా నినాదంతో ప్రజల్లోకి వెళ్లనున్నాం అని మల్లికార్జున్ ఖర్గే అన్నారు. బీజేపీని కూటమి ఓడించడం ఖాయం అని తేల్చి చెప్పారు కాంగ్రెస్ ఎంపీ రాహుల్ గాంధీ. ఈ బలమైన శక్తిని ఢీకొట్టడం మోదీ తరం కాదని స్పష్టం చేశారు. అదానీ వ్యవహారంపై విచారణ జరిపి తీరాలని డిమాండ్ చేశారు. 'విపక్షాలన్నీ ఒక్కటైతే బీజేపీ ఎన్నికల్లో విజయం సాధించడం అసాధ్యం. బీజేపీని ఓడించడానికి పక్కా ప్లాన్‌తో ఉన్నాం. ఇప్పటికే కో ఆర్డినేషన్ కమిటీ ఏర్పాటు చేశాం. త్వరలోనే సీట్ షేరింగ్ విషయంలోనూ స్పష్టత వస్తుంది. విపక్ష కూటమి బీజేపీని ఓడిస్తుందన్న నమ్మకం ఉందని రాహుల్ గాంధీ అన్నారు.

## దేశం నియంతృత్వం వైపు వెళుతోంది

ముంబై, సెప్టెంబర్ 1 : ఈనెల 18 నుంచి 22 వరకూ పార్లమెంటు ప్రత్యేక సమావేశానికి ప్రధానమంత్రి మోదీ ప్రభుత్వం పిలుపునివ్వడంపై కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే శుక్రవారం నిలదీశారు. మణిపూర్ తగులబడుతుంటే పార్లమెంటు ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేయలేదని ఎద్దేవా చేశారు. ఈ దేశం నియంతృత్వం దిశగా పయనిస్తోందని అన్నారు. ఈరోజు, ప్రతిపక్షాలను మాటమాత్రంగా కూడా అడక్కుండా పార్లమెంటు ప్రత్యేక సమావేశానికి పిలుపునిచ్చారు. మణిపూర్ తగులబడు తున్నప్పుడు కానీ, కోవిడ్ మహమ్మారి సమయంలో కానీ, చైనా అంశం, పెద్దనోట్ల రద్దు నిర్ణయం, వలస కార్మికులకు సంబంధించిన అంశాలపై ఒక్కసారి కూడా పార్లమెంటు ప్రత్యేక సమావేశం ఎందుకు ఏర్పాటు చేయలేదని అని ముంబైలో జరిగిన ఇండియా కూటమి సమావేశానంతరం మీడియాతో మాట్లాడుతూ ఖర్గే అన్నారు. ఏ ఎజెండాతో ప్రత్యేక సమావేశాలు ఏర్పాటు చేస్తున్నారో తనకు తెలియదని, దేశాన్ని నడిపే పద్ధతి మాత్రం ఇది కాదని ఆయన చురకలు వేశారు. క్రమంగా మనం నియంతృత్వం వైపుకు పయనిస్తున్నామన్నారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఎప్పుడూ పేదల కోసం పనిచేయలేదని, నిరుద్యోగం, ఇంధనం ధరలు, ప్రజాసంక్షేమ అంశాలపై పోరాటమే 'ఇండియా' కూటమి ఉద్దేశమని ఖర్గే చెప్పారు. దీనికి ముందు, పార్లమెంటరీ వ్యవహారల మంత్రి ప్రహ్లాద్ జోషి ఐదురోజుల పాటు పార్లమెంటు ప్రత్యేక సమావేశాలు ఏర్పాటు చేస్తున్నట్టు గురువారం ప్రకటించారు. అయితే, సమావేశాల ఎజెండా మాత్రం ఆయన వెల్లడించలేదు.

# జమిలి ప్రయత్నాలపై విపక్షాల ఫైర్

- కేంద్రం తీరును తప్పు పట్టిన పులువురు నేతలు
- బీజేపీ రాజకీయాలపై ఘాటు విమర్శలు




ముంబై, సెప్టెంబర్ 1 : ఒకే దేశం ఒకే ఎన్నిక అంశం రాజకీయాల్లో మరోసారి అలజడి రేపింది. మాజీ రాష్ట్రపతి రామ్‌నాథ్ కోవింద్ నేతృత్వంలో ఇప్పటికే ఓ కమిటీ ఏర్పాటైంది. సాధ్యాసాధ్యాలపై ఎవరి వాదన వాళ్లు వినిపిస్తున్నా విపక్షాలు మాత్రం బీజేపీపై తీవ్ర విమర్శలు చేస్తున్నాయి. లోక్‌సభ ఎన్నికలు ముందుగా నిర్వహించాలన్న కుట్రతోనే బీజేపీ ఈ నిర్ణయం తీసుకుందని మండి పడుతున్నాయి. కేంద్ర నిర్ణయంపై శివసేన ఎంపీ సంజయ్ రౌత్ తీవ్రంగా స్పందించారు. దేశం ఒక్కటిగానే ఉందని, అలాంట ప్పుడు ఒకేసారి ఎన్నికలు నిర్వహించాల్సిన అవసరం ఏముందని ప్రశ్నించారు. ఎన్నికలు పారదర్శకంగా నిర్వహించాలని డిమాండ్ చేశారు. మాజీ రాష్ట్రపతి రామ్‌నాథ్ కోవింద్‌ని ఇలా రాజకీయాల్లోకి లాగడం సరికాదని మరి కొందరు విపక్ష నేతలు విమర్శిస్తున్నారు. డబ్బు ఆదా అవుతుందనే వాదన వినిపించి తప్పుదోవ పట్టిస్తున్నారని అసహనం వ్యక్తం చేస్తున్నారు. 'దేశమంతా ఒక్కటే. ఎప్పుడూ ఒక్కటిగానే ఉంటుంది. ఈ ఇంటిగ్రిటీని ఎవరూ ప్రశ్నించలేదు కదా. అలాంటప్పుడు ఒకేసారి ఎన్నికలు నిర్వహించాల్సిన అవసరం ఏముంది..? మాకు కావాల్సింది పారదర్శకమైన ఎన్నికలు. ఒకేసారి ఎన్నికలు నిర్వహించడం కాదు. కేవలం పారదర్శకతను పాటించకుండా ఉండేందుకే ఇలా జమిలి ఎన్నికల ప్రస్తావన తీసుకొచ్చారు. ప్రజల్ని తప్పుదోవ పట్టిస్తున్నారని సంజయ్ రౌత్ అన్నారు. శివసేన నేత అనిల్ దేశాయ్ కూడా జమిలి ఎన్నికలపై మండి పడ్డారు. రాజకీయ పార్టీలతో పూర్తి స్థాయిలో చర్చించిన తరవాతే తుది నిర్ణయం తీసుకోవాలని డిమాండ్ చేశారు. 'వన్ నేషన్ వన్ ఎలక్షన్ కాన్సెప్ట్‌పై రాజకీయ పార్టీలతో కచ్చితంగా చర్చించాలి. అందరి అభిప్రాయాలు సేకరించాలి. పూర్తిస్థాయిలో డిబేట్ జరగాలి. అప్పుడు కానీ తుది నిర్ణయం తీసుకోవడానికి వీల్లేదన్నారు. కాంగ్రెస్ నేత ఆరిఫ్ నసీమ్ ఖాన్ ఈ నిర్ణయాన్ని ఖండించారు. మాజీ రాష్ట్రపతిని రాజకీయాల్లోకి లాగడం సరికాదని తేల్చి చెప్పారు. మాజీ రాష్ట్రపతి రామ్‌నాథ్ కోవింద్‌ని రాజకీయాల్లోకి లాగడమేంటి..? ఇలాంటి కమిటీకి ఆయనను చీఫ్‌గా చేయడం సరికాదని కాంగ్రెస్ నేత ఆరిఫ్ నసీమ్ ఖాన్ అన్నారు. నేత మహువా మంజీ కూడా జమిలి ఎన్నికలపై స్పందించారు. డబ్బు ఆదా అవుతోందని వాదిస్తున్న వాళ్లంతా ప్రస్తుత ప్రభుత్వం తమ ప్రచారం కోసం ఎంత ఖర్చు పెడుతోందో గమనించాలని అన్నారు. ఒకేసారి ఎన్నికలు నిర్వహించడం వల్ల ఖర్చు ఆదా అవుతుందని కొందరు చెబుతున్నారు. కానీ కేంద్రంలో అధికారంలో ఉన్న ప్రభుత్వం తమ ప్రచారం కోసం ఎంత ఖర్చు పెడుతున్నారో గమనించాలి. ఈ నిర్ణయం వల్ల స్థానిక పార్టీలకు నష్టం తప్పదు. పెద్ద పార్టీలన్నీ కలిసి చిన్న పార్టీలను నియంత్రించే ప్రమాదముందన్నారు.



## అనవసరంగా ఎంపిక చేశారు: గంభీర్

న్యూఢిల్లీ: టీమిండియా పేస్ ఆల్‌రౌండర్ శార్దూల్ ఠాకూర్‌ను ఆసియాకప్‌కు ఎంపిక చేయడాన్ని మాజీ ఓపెనర్, బీజేపీ ఎంపీ గౌతమ్ గంభీర్ తప్పు బట్టాడు. శార్దూల్ ఠాకూర్ను ఎంపిక చేసి సెలెక్టర్లు పెద్ద తప్పు చేశారని అభిప్రాయ పడ్డాడు. శార్దూల్ ఠాకూర్ అరకొర ఆటగాడని, హార్దిక్ పాండ్యాకు బ్యాకప్‌గా అతను పనికిరాడని చెప్పాడు. శార్దూల్ ఠాకూర్కు బదులు శివమ్ దూబేను ఎంపిక చేయాల్సిందని అభిప్రాయపడ్డాడు. ఆసియాకప్ 2023 నేపథ్యంలో ఓ చానెల్ చర్చా కార్యక్రమంలో పాల్గొన్న గంభీర్.. శార్దూల్ ఠాకూర్ను కించపరిచేలా మాట్లాడాడు. 'శార్దూల్ ఠాకూర్ అరకొర ఆటగాడు. అతను హార్దిక్ పాండ్యాకు ఏ విధంగానూ బ్యాకప్ కాదు. హార్దిక్ లేని లోటును ఏ మాత్రం తీర్చలేడు. శార్దూల్‌కు బదులు శివమ్ దూబేను సెలెక్టర్లు ఎంపిక చేయాల్సింది. శివమ్ దూబే సూపర్ ఫామ్లో ఉన్నాడు. ఐపీఎల్లో చాలా మ్యాచ్లను తన బ్యాటింగ్తో గెలిపించాడు. సునాయసంగా సిక్సర్లు బాదగలడు. హార్దిక్ పాండ్యాకు అలాంటి ఆటగాడిని బ్యాకప్గా తయారు చేసుకోవాలి. శార్దూల్ ఠాకూర్కు వన్డే ప్రపంచకప్ ఆడేంత సీన్ లేదు. అప్పుడప్పుడు ఆడపాదడపా మ్యాచ్లు గెలిపించినా.. హార్దిక్ పాండ్యాలా మ్యాచ్ విన్నర్ అయితే కాదు.'అని గంభీర్ చెప్పుకొచ్చాడు. అయితే ఉద్దేశపూర్వకంగా శార్దూల్ ఠాకూర్ను తక్కువ చేసే ప్రయత్నం గంభీర్ చేస్తున్నాడని అభిమానులు ఆరోపిస్తున్నారు. గతంలో శార్దూల్ ఠాకూర్తో గంభీర్ గొడవపడ్డాడని, ఆ విషయాన్ని మనసులో పెట్టుకొని అతనిపై అనవసర వ్యాఖ్యలు చేస్తున్నాడని అభిమానులు గుర్తు చేస్తున్నారు. 2015 రంజీ ట్రోఫీ సందర్భంగా గంభీర్, శార్దూల్ ఠాకూర్ మైదానంలో గొడవపడ్డారు. 441 పరుగుల భారీ లక్ష్యఛేదనకు దిగిన ఢిల్లీ, 100 పరుగులు కూడా చేయకుండా 4 వికెట్లు కోల్పోయింది. ఢిల్లీ కెప్టెన్గా ఉన్న గౌతమ్ గంభీర్ను ముంబై బౌలర్ అయిన శార్దూల్ ఠాకూర్ ఎల్బీడబ్ల్యూగా ఔట్ చేశాడు. గంభీర్ వికెట్ తీసిన ఆనందంలో కుర్రాడైన శార్దూల్ గట్టిగా అరుస్తూ సంబరాలు చేసుకోగా.. గంభీర్ సహించలేక పోయాడు. అతనిపై బ్యాట్ లేపుతూ దూసుకెళ్లగా.. శార్దూల్ కూడా ధీటుగా బదులిచ్చాడు. దాంతో వాగ్వాదం చోటు చేసుకోగా అంపైర్లు, ఇతర ఆటగాళ్లు జోక్యం చేసుకొని గంభీర్కు సర్దిచెప్పి బయటకు పంపించారు. ఈ గొడవను మనసులో పెట్టుకొనే అవకాశం వచ్చినప్పుడల్లా గంభీర్.. అతన్ని విమర్శిస్తున్నాడని ఫ్యాన్స్ కామెంట్ చేస్తున్నారు.

## భారత్-పాకిస్థాన్ మ్యాచ్‌కు సమయం ఆసన్నం

హైదరాబాద్: ఎప్పుడెప్పుడా? అని ఎదురు చూస్తున్న భారత్-పాకిస్థాన్ మ్యాచ్కు సమయం ఆసన్నమైంది. మరో 24 గంటల్లో ఈ హైఓల్టేజ్ సమరానికి తెరలేవనుంది. దాయాదుల సమరం కోసం యావత్ క్రికెట్ ప్రపంచం ఆసక్తిగా ఎదురు . ఇప్పటికే పాకిస్థాన్.. పసికూన నేపాల్‌పై భారీ విజయం సాధించి రెట్టించి ఆత్మవిశ్వాసంతో బరిలోకి దిగుతోంది. మరోవైపు భారత్ సైతం విజయంపై పట్టుదలతో ఉంది. బలబలాల పరంగా ఇరు జట్లు సమఉజ్జీలుగా ఉన్నాయి. అయితే పాకిస్థాన్ టీమ్ సమతూకంగా కనిపిస్తోంది. బ్యాటింగ్, బౌలింగ్‌తో పాటు ఆల్రౌండర్లు సూపర్ ఫామ్లో ఉన్నారు. అఫ్గానిస్థాన్‌తో వన్డే సిరీస్‌ను క్లీన్ స్వీప్ చేసిన ఆ జట్టు.. నేపాల్ను చిత్తు చేసింది. ఈ క్రమంలోనే పాకిస్థాన్ బలంగా కనిపిస్తోందని, భారత బ్యాటర్లు ఇబ్బందులు తప్పవని ఆ దేశ మాజీ క్రికెటర్లు హెచ్చరిస్తున్నారు. టీమిండియా కూడా పటిష్టంగా ఉందని, ఎంతటి బౌలర్ను అయినా చెడుగుడు ఆడే బ్యాటర్లు ఉన్నారని భారత మాజీ క్రికెటర్లు విశ్లేషిస్తున్నారు. షాహీన్ షా అఫ్రిదీ, నసీమ్ షా, హరీస్ రౌఫ్ లాంటి బౌలర్లకు కోహ్లీ ఒక్కడే సరిపోతాడని ధీమా వ్యక్తం చేస్తున్నారు. ఆసియాకప్ జట్టు ప్రకటన సందర్భంగా చీఫ్ సెలెక్టర్ అజిత్ అగార్కర్ కూడా ఇదే అభిప్రాయాన్ని వ్యక్తం చేసిన విషయం తెలిసిందే. షాహీన్ షా అఫ్రిదీ, నసీమ్ షా, హరీస్ రౌఫ్లను కోహ్లీ చూసుకుంటాడని అగార్కర్ చమత్కరించాడు. పాకిస్థాన్ ఆటగాళ్లు సైతం మా సింహ స్వప్నం విరాట్ కోహ్లీనే.. అతన్ని ఔట్ చేస్తే తమదే విజయమని అభిప్రాయపడుతున్నారు. అయితే గత రికార్డులను పరిశీలిస్తే విరాట్ కోహ్లీ కంటే కెప్టెన్ రోహిత్ శర్మకే పాకిస్థాన్‌పై మెరుగైన రికార్డు ఉంది. ఇప్పటి వరకు భారత్-పాక్ మధ్య జరిగిన మ్యాచ్లో విరాట్ కోహ్లీ 48.72 సగటుతో 536 పరుగులు చేశాడు. ఇందులో రెండేసి సెంచరీలు, హాఫ్ సెంచరీలు ఉన్నాయి. కానీ రోహిత్ శర్మ 51.42 సగటుతో 720 పరుగులు చేశాడు. ఇందులో 6 హాఫ్ సెంచరీలతో పాటు రెండు సెంచరీలు ఉండటం గమనార్హం. కోహ్లీ కంటే రోహిత్ శర్మకే మెరుగైన రికార్డు ఉందని, శనివారం జరిగే మ్యాచ్‌లో పాక్ ఆటగాళ్లకు చుక్కలు చూపిస్తాడని ఫ్యాన్స్ ధీమా వ్యక్తం చేస్తున్నారు. టీ20 వరల్డ్ కప్ 2021, 22లో రోహిత్ విఫలమయ్యాడని తక్కువ అంచనా వేస్తే మూల్యం చెల్లించుకోక తప్పదని హెచ్చరిస్తున్నారు.

## టీమిండియా కాంబినేషన్‌పై రోహిత్ శర్మ కామెంట్స్..

కాండీ(శ్రీలంక): యావత్ క్రికెట్ ప్రపంచం ఎంతో ఆసక్తికగా ఎదురు చూస్తున్న హై ఓల్టేజ్ సమరానికి రంగం సిద్ధమైంది. మరో 20 గంటల్లో ఈ ఆసక్తికర సమరానికి తెరలేవనుంది. ఆసియాకప్ 2023లో భాగంగా శనివారం దాయాదీ దేశాలు భారత్, పాకిస్థాన్ తలపడనున్న విషయం తెలిసిందే. ఈ మ్యాచ్ నేపథ్యంలో శుక్రవారం టీమిండియా కెప్టెన్ రోహిత్ శర్మ మీడియాతో మాట్లాడాడు. ఈ మ్యాచ్కు సంబంధించి అడిగిన అన్ని ప్రశ్నలకు ఓపికగా సమాధానం చెప్పాడు. ఈ క్రమంలోనే పాక్తో బరిలోకి దిగబోయే టీమిండియా కాంబినేషన్‌పై స్పందించాడు. ఆసియాకప్ తమ ఆటగాళ్ల ఫిట్‌నెసుకు పరీక్ష కాదని స్పష్టం చేశాడు. ఈ టోర్నీ కోసం తమ జట్టు అద్భుతంగా ప్రిపేర్ అయ్యిందని, ప్రాక్టీస్ క్యాంప్లోనే ఆటగాళ్ల ఫిట్నెస్ను పరీక్షించామని తెలిపాడు. నేటి మ్యాచ్ కోసం తమ మదిలో చాలా కాంబినేషన్స్ ఉన్నాయని, కాండీ వేదికగా బంగ్లాదేశ్-శ్రీలంక మధ్య జరిగిన మ్యాచ్ ఫలితాన్ని దృష్టిలో పెట్టుకొని టీమ్ కాంబినేషన్ను ఎంపిక చేస్తామన్నాడు. జస్ప్రీత్ బుమ్రా పూర్తి ఫిట్ నెస్ సాధించి బౌలింగ్ చేయడం సంతోషంగా ఉందని రోహిత్ చెప్పుకొచ్చాడు. 'మాకు చాలా కాంబినేషన్స్ అందుబాటులో ఉన్నాయి. గురువారం జరిగిన మ్యాచ్ ఆధారంగా టీమ్ కాంబినేషన్‌ను నిర్ణయిస్తాం. మా బ్యాటింగ్ లైనప్లో అనుభవం కలిగిన ఆటగాళ్లు ఉన్నారు. ఆసియాకప్ చాలా పెద్ద టోర్నీ. ఎంతో చరిత్ర ఉంది. ఈ టోర్నీ మాకు ఫిట్నెస్ టెస్ట్గా కాదు. గతవారం జరిగిన ప్రాక్టీస్ క్యాంప్లోనే ఆటగాళ్ల ఫిట్నెస్ను పరీక్షించాం. జస్ప్రీత్ బుమ్రా రీఎంట్రీ ఇవ్వడం సంతోషంగా ఉంది. అతని రాక మా జట్టుకు శుభ సూచకం. ఈ ఆసియాకప్లో భారత్-పాకిస్థాన్ ఫైనల్ మ్యాచ్ ఆడుతాయని ఆశిస్తున్నా. తుది జట్టు ఎంపికలో ఎవర్ని తీసుకోవాలనే తలనొప్పి ఉండటం మంచిదే. సత్తా కలిగిన ఆటగాళ్లు జట్టులో ఉండటం కలిసొచ్చేదే. వన్డే ఫార్మాట్కు తగ్గట్లు మేం ఆడాల్సి ఉంది. దూకుడుగా ఆడటం ముఖ్యమే. కానీ అదేసమయంలో పరిస్థితులకు తగ్గట్లు ఆడాల్సి ఉంటుంది. పాకిస్థాన్ అసాధారణమైన జట్టు. ఎంతో కష్టపడి నెంబర్ వన్ స్థానంలో నిలిచారు. వారితో ఆడటం మాకు అతిపెద్ద సవాలే. ఆసియాకప్ కోసం మేం అన్ని విధాలుగా సిద్ధమయ్యాము. ప్రాక్టీస్ క్యాంప్లో మా లోపాలను గుర్తించి సరిదిద్దుకున్నాం. అత్యుత్తమ క్రికెట్ ఎవరు ఆడితే వారినే విజయం వరిస్తుంది. అంతేకానీ టాస్ పాత్ర ఏం ఉండదు. ఈ ఆసియాకప్లో అయితే టాస్ అస్సలు కీలకం కాదు. జట్టుతరపున మెరుగ్గా ఆడటం.. మెరుగైన స్థితిలో నిలపడమే నా బాధ్యత.




నేనెప్పుడూ జట్టు విజయం కోసం ఆడుతాను. గత కొన్నేళ్లుగా నేను హై రిస్క్ అప్రోచ్తో బ్యాటింగ్ చేశాను. పరిస్థితులకు తగ్గట్లు ఆడటం కూడా నాకు తెలుసు. ఏది ఏమైనా నా జట్టును మంచి స్థితిలో నిలపడమే నా పని. నేను మంచి రిథమ్లో ఉంటే.. నా వికెట్ను అస్సలు పారేసుకోను. వన్డేల్లో పరిస్థితులకు తగ్గట్లు ఆడాల్సి ఉంటుంది. టీ20ల్లో ఇది అవసరం లేకపోయినా.. వన్డేల్లో మాత్రం తప్పనిసరి. మా జట్టులో షాహీన్, నసీమ్, హ్యారీస్ రౌఫ్ లేరు. మాకు అందుబాటులో ఉన్నవారితోనే మేం ప్రిపేరయ్యాం. వాళ్లంత కూడా నాణ్యమైన బౌలర్లే. మా అనుభవాన్ని ఉపయోగించి పాక్ బౌలర్లను ఎదుర్కొంటాం.'అని రోహిత్ శర్మ చెప్పుకొచ్చాడు.

మనం సినిమా
manamcinema


## నేడు సంధ్య 35ఎంఎంలో ఓజీ గ్లింప్స్ లాంఛ్ ఈవెంట్

పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ ప్రధాన పాత్రలో, యంగ్ అండ్ టాలెంటెడ్ డైరెక్టర్ సుజిత్ దర్శకత్వంలో తెరకెక్కుతున్న గ్యాంగ్ స్టర్ డ్రామా ఓజీ (ఒరిజినల్ గ్యాంగ్ స్టర్). డివివి దానయ్య ఎంటర్‌టైన్మెంట్స్ బ్యానర్‌పై నిర్మిస్తున్న ఈ చిత్రానికి మ్యూజికల్ సెన్సేషన్ థమన్ సంగీతం అందిస్తున్నారు. పవర్ పవన్‌కళ్యాణ్ పుట్టినరోజు (సెప్టెంబర్ 2)న మేకర్స్ ఫ్యాన్స్‌కి గట్టి ట్రీట్ ఇచ్చేందుకు రెడీ అయ్యారు. నేడు సంధ్య 35ఎంఎంలో ఓజీ గ్లింప్స్ లాంఛ్ ఈవెంట్‌ను గ్రాండ్‌గా ప్లాన్ చేశారు. ఫ్యాన్స్‌కి ఇది సూపర్ ట్రీట్ అని చెప్పాలి. నేడు ఉదయం 9:30 గంటలకి గ్లింప్స్‌ను లాంఛ్ చేయనున్నారు. అయితే ఆన్లైన్‌లో 10:35 గంటలకు రిలీజ్ చేయనున్నారు మేకర్స్. ఈ హంగ్రీ చీతా కోసం ఫ్యాన్స్ ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. ఈ చిత్రంలో ప్రియాంక మోహన్ హీరోయిన్‌గా నటిస్తుండగా, ఇమ్రాన్ హష్మీ, అర్జున్ దాస్, శ్రియా రెడ్డిలు కీలక పాత్రల్లో నటిస్తున్నారు.




## స్విమ్మింగ్‌పూల్‌లో సామ్ రిలాక్స్..

టాలీవుడ్ స్టార్ నటి సమంత ప్రస్తుతం ఫారెన్ ట్రిప్‌ను ఎంజాయ్ చేస్తోంది. ఇటీవలే 'ఇండియా డే పరేడ్' కోసం న్యూయార్క్ వెళ్లిన సామ్.. ప్రస్తుతం అక్కడే ఉంటోంది. ఈ సందర్భంగా ఖుషి చిత్రాన్ని ప్రామోట్ చేస్తోంది. తాజాగా సామ్ కాలిఫోర్నియాలో ఉంది. అక్కడి వాతావరణాన్ని ఆస్వాదిస్తోంది. తన విలువైన సమయాన్ని ప్రకృతితో గడుపుతోంది. ఈ మేరకు ఫొటోలను పంచుకుంది. ఫొటోల్లో సామ్.. స్విమ్మింగ్ పూల్లో రిలాక్స్ అవుతూ కనిపించింది. ప్రస్తుతం ఈ పిక్స్ నెటిజన్లను విశేషంగా ఆకట్టుకుంటున్నాయి. మరోవైపు విజయ్ దేవరకొండతో కలిసి సమంత నటించిన 'ఖుషి' చిత్రం నిన్న ప్రేక్షకుల ముందుకు వచ్చింది. రొమాంటిక్ ఫ్యామిలీ ఎంటర్టైనర్‌గా తెరెక్కిన ఈ చిత్రానికి నిన్ను కోరి, మజిలీ ఫేం శివ నిర్వాణ దర్శకత్వం వహించారు. మైత్రీ మూవీ మేకర్స్ బ్యానర్ తెరకెక్కించిన ఈ మూవీ తెలుగు, తమిళం, హిందీ, కన్నడ, మలయాళ భాషల్లో గ్రాండ్‌గా విడుదలైంది. ఈ చిత్రంలో సచిన్ ఖడేకర్, మురళీ శర్మ, లక్ష్మి, అలీ, రోహిణి, వెన్నెల కిశోర్, రాహుల్ రామకృష్ణ, శ్రీకాంత్ అయ్యంగార్, కన్నడ యాక్టర్ జయరాం, శరణ్య ప్రదీప్ కీలక పాత్రలు పోషించారు. సామ్.. ఖుషితోపాటు బాలీవుడ్ హీరో వరుణ్ ధావన్తో కలిసి 'సిటాడెల్' అనే వెబ్‌సిరీస్‌లో కూడా నటించింది. ఆ సిరీస్ కూడా త్వరలో ప్రేక్షకుల ముందుకు రానుంది.









## 'జైలర్' సక్సెస్.. రజనీకి రూ.100 కోట్ల చెక్ ఇచ్చిన మారన్..?

సూపర్ స్టార్ రజనీకాంత్ ప్రధాన పాత్రలో నటించిన పాన్ ఇండియా చిత్రం జైలర్. తమన్నా, రమ్యకృష్ణ కథానాయికలుగా నటించిన ఈ సినిమా బ్లాక్‌బస్టర్ హిట్ సాధించింది. అనిరుధ్ సంగీతం అందించిన ఈ చిత్రాన్ని కళానిధి మారన్ నిర్మించాడు. ఇప్పటివరకు ప్రపంచవ్యాప్తంగా రూ.600 కోట్లకు పైగా గ్రాస్ కలెక్షన్లు రాబట్టింది ఈ చిత్రం. ఇక 'జైలర్' విజయంతో చాలా ఖుషీగా ఉన్న సన్ పిక్చర్స్ యజమాని కళానిధి మారన్ రజనీకాంత్‌ను కలుసుకున్న విషయం తెలిసిందే. జైలర్ సినిమా సక్సెస్‌తో పాటు లాభాలు కూడా భారీగా రావడంతో అందులో నుంచి కొంత భాగాన్ని చెక్ రూపంలో రజనీకాంత్‌కు కళానిధి మారన్ అందజేశారు.. ఈ విషయాన్ని సన్ పిక్చర్స్ తన ట్విట్టర్ పేజీలో షేర్ చేసింది. అయితే ఈ చెక్ విలువ సుమారు రూ.100 కోట్లు ఉంటుందని సమాచారం. రజనీకాంత్కు ఇచ్చిన చెక్కు కవ్వ 'ది రియల్ రికార్డ్ మేకర్' అని రాసి ఉంది. ఇక ఇప్పటికే ఈ సినిమాకు రెమ్యునరేషన్‌గా రూ.110 కోట్లు మొదట రజనీకాంత్ తీసుకున్నారని సమాచారం. ఒకవేళ అదే నిజమైతే 'జైలర్' కోసం రజనీకాంత్ అందుకున్న మొత్తం పారితోషకం రూ. 210 కోట్లకు చేరుతుంది. మరోవైపు ఈ చెక్తో పాటు కళానిధి మారన్ రజనీకి కాస్ట్లీ కారును గిఫ్ట్గా ఇచ్చాడు. దాదాపు రూ.1.24 కోట్ల విలువచేసే బ్లాక్ కలర్ బిఎండబ్ల్యూ గీ7 సిరీస్ కారును కళానిధి మారన్ బహుమతిగా ఇచ్చాడు. తాజాగా దీనికి సంబంధించిన ఫోటోలు సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి.

Printed and Published by VUPPARI RAMESH KUMAR on behalf of Navatharam Publications Private Limited, Printed at Sree Seshasai Enterprises Plot No: 98/1, CIE Phase II, Gandhinagar, Quthabullapur Mandal, Medchal-Malkajgiri, Hyderabad-500 037.Telangana state and Published From H.No:6-3-864/4/B, SBN Arcade, 2nd Floor, Green lands, Opp: Green Park Hotel, Hyderabad - 500016 Telangana State, CHIEF EDITOR: VUPPARI RAMESH KUMAR. RNI Reg No.TELTEL/2016/72952. Phone No.040-27819999. E-mail Id: editor@manamnews.com.